## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :157 | ఆదివారం, జనవరి 5, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# రైతు భరోసా 12 వేలు

**ఎకరానికి సీజన్‌కు రూ.6 వేల చొప్పున చెల్లింపు.. సాగు యోగ్యమైన భూములన్నింటికీ వర్తింపు**




- భూమి లేని రైతు కుటుంబాలకు ఏటా 12 వేలు
- 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా పథకం
- రేషన్ కార్డులు లేనివారికి నూతన కార్డులు
- ఈ 3 పథకాలు ఈ నెల 26 నుంచి అమల్లోకి
- వ్యవసాయ యోగ్యం కాని భూమికి భరోసా ఇవ్వం
- గతంలో 'ధరణి' వల్ల కొన్ని భూములకు అందింది
- రెవెన్యూ సిబ్బంది గ్రామాలవారీ వివరాల సేకరణ
- క్యాబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సీఎం

హైదరాబాద్, జనవరి 4 : రైతు భరోసా పథకం కింద రైతులకు ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. దీంతోపాటు భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు ఏటా రూ.12 వేల చొప్పున ఆర్థికసాయం చేస్తామని తెలిపారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఈ మూడు పథకాలను ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలు చేస్తామని ప్రకటించారు. శనివారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. సచివాలయంలోని క్యాబినెట్ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన దాదాపు మూడు గంటలపాటు మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం క్యాబినెట్ భేటీ వివరాలను మంత్రులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాకు వివరించారు. సీఎం మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఈ నూతన సంవత్సరంలో మంచి జరగాలని, ఈ ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లోభాగంగా 'రైతు భరోసా' ఒకటి. దీనిపై ఎవరికి వారే ఊహించుకుని రకరకాల సమాచారంతో రైతుల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. ఆ గందరగోళాన్ని దూరం చేస్తూ రైతులకు ఒక శుభవార్త వినిపించాలని నిర్ణయించాం. 'రైతు భరోసా' పథకం కింద వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ పెట్టుబడి సాయం అందజేస్తాం. గత ప్రభుత్వం రైతుబంధు కింద

(మిగతా 2వ పేజీలో)

# పదేళ్ల ప్రణాళికతో ఆర్గానిక్ కుప్పం

- అన్ని గ్రామాల రైతులను ప్రకృతి వ్యవసాయ పరిధిలోకి తేవడమే లక్ష్యం
- బీడు భూములూ ఉత్పాదక క్షేత్రాలుగా..
- సవాళ్ల నేపథ్యంలో ఒక మోడల్‌గా అమలు
- రేపు ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు



అమరావతి, జనవరి 4 : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులను ప్రకృతి వ్యవసాయం పరిధిలోకి తెచ్చే లక్ష్యంతో ఏపీ రైతు సాధికార సంస్థ 'ఆర్గానిక్ కుప్పం' పేరుతో పదేళ్ల ప్రణాళికను అమలు చేయనున్నది. సీఎం చంద్రబాబు ఈనెల 6న నియోజకవర్గంలోని శీగలపల్లెలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. వంద శాతం మంది రైతులు ప్రకృతి వ్యవసాయ విధానాలను ఆచరించేలా పదేళ్ల ప్రణాళికను ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా సీఎంతో పలు ఆర్గానిక్ సంస్థల ప్రతినిధులు భేటీ కానున్నారు. ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రైతు సాధికార సంస్థ

(మిగతా 2వ పేజీలో)



## 8న విశాఖకు ప్రధాని మోదీ

సాయంత్రం 4.15కు రాక.. రోడ్ షో

పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



## వాడే ఇంధనం ఆధారంగా వాహనాలకు స్టిక్కర్లు: సుప్రీంకోర్టు



## 'తెలుగు'లో చదివితే ఉద్యోగాలు రావన్నది అపోహే

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని, విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి దానిపై ప్రజల్లో నమ్మకం పెంచుతామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శనివారం విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఆయన విద్యార్థులతో మాట్లాడారు. పాయకాపురం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, కేజీ నుంచి పీజీ వరకు పాఠ్యప్రణాళిక పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యావ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచుతామని, అందుకే మధ్యాహ్న భోజన పథకానికి రాజకీయ నాయకుల పేర్లు కాకుండా డొక్కా సీతమ్మ పేరు పెట్టామని తెలిపారు. ఉద్యోగాలు అడిగేవారిగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు. ఆ దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చి 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. యాప్‌లు, పని ఒత్తిళ్లు లేకుండా టీచర్లను విద్యాబోధనకు మాత్రమే పరిమితం చేస్తామని మంత్రి హామీ

(మిగతా 2వ పేజీలో)



- కేజీ నుంచి పీజీ వరకు పాఠ్య ప్రణాళిక పునరుద్ధరణ.. ప్రైవేటుకు దీటుగా సర్కారీ విద్యా సంస్థలు
- ర్యాంకులు కార్పొరేట్ కాలేజీలకే పరిమితం కాదు.. ఇకపై ప్రభుత్వ విద్యార్థులు కూడా సాధిస్తారు
- రాజకీయాలకు దూరంగా విద్యావ్యవస్థ.. విద్యార్థులు ఉద్యోగాలు ఇచ్చేస్థాయికి ఎదగాలి
- త్వరలో 'డ్రగ్స్ వద్దు బ్రో' ప్రత్యేక కార్యక్రమం.. టీచర్లపై యాప్‌ల భారం తగ్గిస్తాం: మంత్రి లోకేశ్
- జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

# కేంద్రంలో చక్రం తిప్పుతాం

- చంద్రబాబు, నితీశ్‌లా మనకూ ఒక రోజు వస్తది
- ఫార్ములా-ఈ కేసులో విచారణకు హాజరవుతా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సిరిసిల్ల, జనవరి 4 : "పది, పదిహేను మంది ఎంపీలతో నితీషకుమార్, చంద్రబాబు కేంద్రంలో చక్రం తిప్పుతున్నారు. వారిలాగే మనకూ ఒక రోజు వస్తుంది. తప్పకుండా కేంద్రంలో చక్రం తిప్పుతాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న, చిన్న పొరపాట్ల వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయామని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఏ కారణంతోనే మంచి వాళ్లను ప్రజలు కాదనుకుని, అటు బీజేపీకి, ఇటు కాంగ్రెసకు ఎనిమిదేసి చొప్పున సీట్లు ఇచ్చారన్నారు. సంవత్సరం గడిచినా కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులు గుండుసున్నా అని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కారు వచ్చి నాలుగు వందల రోజులు గడిచినా.. ఆరు గ్యారెంటీలకు దిక్కు లేకుండా పోయిందని విమర్శించారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలన్న రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు రైతు భరోసాకు

(మిగతా 2వ పేజీలో)

జనసముద్రం
ఆదివారం, జనవరి 5, 2025

# రైతు భరోసా 12 వేలు

ఏటా రూ.10 వేలు ఇస్తే.. మా ప్రభుత్వ ప్రజా పాలనలో ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించింది" అని సీఎం రేవంత్ వివరించారు.

**భూమి లేనివారికి ఏడాదికి రూ.12 వేలు**

తండాలు, గూడేలు, మారుమూల పల్లెల్లో ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుని జీవించే భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున సాయం చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'గా నామకరణం చేసినట్లు చెప్పారు. రేషన్ కార్డులు లేనివారందరికీ నూతన కార్డులు ఇవ్వాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకాలన్నీ ఈ నెల 26 నుంచి ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

**అలాంటి భూములకు రైతుభరోసా ఇవ్వం**

వ్యవసాయ యోగ్యంకాని భూములకు రైతు భరోసా ఇవ్వబోమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. "రాళ్లు, రప్పలు, గుట్టలు ఉన్న భూములు, రోడ్లు, మైనింగ్ కింద పోయిన భూములకు, నాలా కన్వర్షన్ కింద రియల్ ఎస్టేట్‌గా మారిన భూములకు, పరిశ్రమలకు తీసుకున్న భూములకు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసాను వర్తింపజేయం. ఇందులో ఎలాంటి గందరగోళ ఉండాల్సిన పనిలేదు. దీనికి సంబంధించి మా రెవెన్యూ అధికారులు గ్రామాలవారీగా సమాచారాన్ని సేకరించి, గ్రామసభల ద్వారా ప్రజలకు వివరిస్తారు. పరిశ్రమలుగా, రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిన, ప్రభుత్వం సేకరించిన భూములకు ఇకపై రైతు భరోసా ఇవ్వడం జరగదు. గతంలో ధరణి లోపాల వల్ల ఇలాంటి కొన్ని భూములకు కూడా రైతుబంధు సొమ్ము అందింది. ఇలాంటి భూముల విషయంలో ప్రజలే స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వానికి ఆ వివరాలు అందించడం ద్వారా సహకరించాలని కోరుతున్నాను. ఇప్పటి ఆర్థిక పరిస్థితులు, వెసులుబాటును దృష్టిలో పెట్టుకుని గతంలో రైతుబంధు కింద ఇచ్చిన రూ.10 వేల నుంచి మా రైతు భరోసా కింద రూ.12 వేలకు పెంచాం. అదే విధంగా భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు కూడా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం, పేదలకు పంచడం అనే భావనతో.. ఎంత వెసులుబాటు ఉంటే అంత వెసులుబాటుతో రైతులకు మేలు చేయాలన్నదే మా ఆలోచన. ఈ పథకాలను జనవరి 26 నుంచి అమలు చేయాల్సి ఉన్నందున.. ప్రస్తుతం అధికారుల వద్ద ఉన్న సమాచారం మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. గతంలో ఏం జరిగిందో వెనక్కి వెళ్లి చూస్తే... కేసీఆర్ కుటుంబం వెయ్యి సంవత్సరాల జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుంది. వాటికంటే భవిష్యత్తులో నిజమైన రైతులకు మేలు చేయాలన్నదే మా ప్రభుత్వ విధానం. వ్యవసాయ యోగ్యమైన ప్రతిఎకరాకు రైతుభరోసా వస్తుంది"అని అన్నారు.

**'పాలమూరు-రంగారెడ్డి'కి జైపాల్‌రెడ్డి పేరు**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ కేంద్ర మంత్రి, దివంగత నేత సూదిని జైపాల్‌రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అంతేకాకుండా జూరాల నుంచి కృష్ణా జలాలను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు తరలించడానికి వీలుగా కొత్తగా మరింత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఉన్న మార్గాలు, ప్రత్యామ్నాయాలను పరిశీలించేందుకు సాంకేతిక నిపుణుల కమిటీని నియమించాలని నిర్ణయం తీసుకుంది. ఎక్కడ నీటి లభ్యత ఉంది, ఎక్కడి నుంచి ఎంత నీటిని తీసుకునే వీలుంది, ఎక్కడెక్కడ రిజర్వాయర్లు నిర్మించాలి.. అనే విషయాలతోపాటు ఇప్పుడున్న ప్రాజెక్టులకు మరింత నీటిని తీసుకునే సాధ్యాసాధ్యాలపై కమిటీ అధ్యయనం చేస్తుంది. ఇక సంగారెడ్డి జిల్లాలోని బాగారెడ్డి సింగూరు ప్రాజెక్టు కాలువకు మాజీ మంత్రి సిలారపు రాజనర్సింహ పేరు పెట్టాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గోదావరి ఉపనది అయిన మంజీరాపై 30 టీఎంసీల సామర్థ్యంతో 1979లో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా.. 1989లో నిర్మాణం పూర్తయింది.

**కారుణ్య నియామకాలకు మోక్షం..**

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర క్యాబినెట్ శనివారం ఆమోదం తెలిపింది. మొత్తం 588 కారుణ్య నియామకాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ శాఖలో పనిచేస్తూ అనారోగ్యం, ఇతర కారణాలతో 588 మంది సిబ్బంది మరణించగా.. వారి కుటుంబ సభ్యులకు ఆ ఉద్యోగాలు కల్పించేలా మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఇందుకు మంత్రి సీతక్క ఎంతో కృషి చేశారంటూ కారుణ్య నియామకం పొందే అభ్యర్థులు ఆమెకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక ములుగు జిల్లా కేంద్రాన్ని మునిసి పాలిటీగా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. గ్రామపంచాయతీగా ఉన్న ములుగును మునిసిపాలిటీగా మారుస్తూ 2022లోనే అసెంబ్లీ తీర్మానం చేసినా.. బిల్లులో పలు లోపాలు ఉండడంతో నాటి గవర్నర్ ఆమోదించలేదు. ప్రస్తుత మంత్రివర్గం ఆ బిల్లును రీకాల్ చేసి ఆమోదం తెలపడంతో ములుగు మునిసిపాలిటీగా అవతరించేందుకు మార్గం సుగమమైంది. దీంతోపాటు ప్రస్తుతం మునిసిపాలిటీగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణాన్ని మునిసిపల్ కార్పొరేషన్‌గా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను కలిపి కొత్తగూడెం కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయనున్నారు.

**నార్లాపూర్ రిజర్వాయర్ అంచనాల సవరణకు ఆమోదం**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టిన 6.4 టీఎంసీల సామర్థ్యం కలిగిన నార్లాపూర్ రిజర్వాయర్ సవరణ అంచనాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలుత రూ.884 కోట్లతో దీన్ని చేపట్టగా.. ఆ తర్వాత రూ.1448 కోట్లకు సవరించారు. తాజాగా రూ.1784 కోట్ల సవరణ అంచనాలకు ఆమోదముద్ర వేశారు. ఇదే పథకంలోని ప్యాకేజీ-3 నార్లాపూర్ నుంచి ఏదులకు నీటిని తీసుకెళ్లే ఓపెన్ కెనాల్ సవరణ ప్రతిపాదనలు నిబంధనల ప్రకారం లేని క్రమంలో.. మంత్రివర్గం వాటిని తిరస్కరించింది. మరోవైపు డిండి ఎత్తిపోతల పథకంలో రూ.1788.89 కోట్లతో ఏదుల రిజర్వాయర్ నుంచే నీటిని తరలించే(ఏదుల-డిండి) అలైన్‌మెంట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకంలో ఏదుల నుంచి శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించనున్నారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

ఇచ్చారు. ర్యాంకులు కార్పొరేట్ కళాశాలలకే పరిమితం కాదని ఇకపై ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కూడా ర్యాంకులు సాధిస్తారని, అందుకోసం ప్రభుత్వం నుంచి అన్ని సౌకర్యాలు అందిస్తామని లోకేశ్ భరోసా ఇచ్చారు.

**డ్రగ్స్ వద్దు బ్రో..**

మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేంగా ఈగల్ టాస్క్‌ఫోర్స్ ప్రారంభమైందని, 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని కూడా త్వరలో చేపట్టనున్నట్టు తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు లోకేశ్ సూచించారు. టీడీపీ ఒక్కసారి మాత్రమే గెలిచిన మంగళగిరి నియోజకవర్గాన్ని ఎంచుకుని ఒకసారి ఓటమి పాలైనా పట్టువదలకుండా అక్కడ రికార్డు స్థాయి మెజారిటీతో గెలిచి చూపించానని చెప్పారు. జీవితాన్ని ఓ పరీక్షగా భావించి శ్రమించి ఉన్నత విజయాలు అందుకోవాలే తప్ప ఒకసారి పరీక్ష తప్పినంత మాత్రాన ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బొండా ఉమ, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. కాగా, విశాఖపట్నం జిల్లాలోని వేర్వేరు కళాశాలల్లో భోజన పథకాన్ని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్,. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు.

**ఇంటర్ విద్యార్థులకు సమతుల ఆహారం: సీఎస్**

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పకడ్బందీగా అమలు చేస్తామని, ఇంటర్ విద్యార్థులకు సమతుల ఆహారం అందిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. కర్నూలు నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1,48,149 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ప్రస్తుత విద్యా సంవత్సరంలో రూ.28కోట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో రూ.86 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వివరించారు. వారానికి 5 రోజులు గుడ్లు, మూడు రోజులు చిక్కీలతో కూడిన మెనూ తయారుచేసినట్టు సీఎస్ తెలిపారు.



# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ-కాంగ్రెస్ పొత్తు

## ఆ పార్టీలు దీనిని బహిరంగంగా ప్రకటించాలి: కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ-కాంగ్రెస్‌లు తమ మధ్య పొత్తు ఉందనే విషయాన్ని బహిరంగంగా ప్రకటించాలని ఆప్ చీఫ్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఆప్ లక్ష్యంగా ఈ రెండు పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తున్న వేళ కేజ్రీవాల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. కొందరు మీడియా వ్యక్తులు మినహా మరెవరూ కాంగ్రెస్‌ను సీరియస్‌గా తీసుకోవడం మానేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీలు రెండు తెరవెనుక మైత్రిని సాగిస్తున్నాయని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆరోపించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్‌ల మధ్య హరియాణా అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు పొసగలేదు. అప్పటి నుంచి రెండు పార్టీల నేతలు కత్తులు దూసుకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ కేజ్రీవాల్‌ను జాతి వ్యతిరేకి అంటూ విమర్శించడం..ప్రతిగా కేజ్రీవాల్ కాంగ్రెస్ పార్టీని ఇండియా కూట మి నుంచి బయటకు పంపించేయాలని ఇతర పార్టీలను కోరుతాననే దాకా వెళ్లింది. శనివారం ఫిరోజ్‌షా మార్గంలోని తన నివాసం ఎదుట పంజాబ్‌కు చెందిన మహిళలు నిరసనకు దిగడంపై కేజ్రీవాల్ స్పందిస్తూ.. 'వీరు పంజాబ్ మహిళలు కారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన వారు. పంజాబ్ మహిళలకు ఆప్‌పై నమ్మకముంది. వాళ్లు మమ్మల్ని విశ్వసించారు'అని చెప్పారు. బీజేపీకి ఒక ఎజెండా లేదు. ముఖ్యమంత్రి అభ్యర్థి లేరు. నాపై విమర్శలు చేయడం ద్వారానే బీజేపీ నేతలు ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారు' అని దుయ్యబట్టారు.

# కేంద్రంలో చక్రం తిప్పుతాం

రైతుల నుంచి ప్రమాణ పత్రాలు అడగడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతు బంధు కోసం ఎవరికీ దండం పెట్టలేదని, దరఖాస్తు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఉద్యోగులకు, ఐటీ కట్టేటోళ్లకు భరోసా కట్ చేస్తానని చెప్పడం సరికాదన్నారు. సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్ అన్నట్టుగా పరిస్థితి ఉందన్నారు. మొహం బాగ లేక అద్దం పగులగొట్టినట్లు.. పరిపాలన చేతకాక రాష్ట్ర పరిస్థితి బాగా లేదని చెబుతున్నారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలపై ప్రతి నెలా ఒక్కో కార్యక్రమం పెట్టుకుందామని, కాం గ్రెస్ ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేసే బాధ్యత ప్రధాన ప్రతిపక్షంగా గులాబీ దండుదేనని అన్నారు. న్యాయ నిపుణుల సూచన మేరకు ఫార్ములా-ఈ కేసులో విచారణకు హాజరవుతానని తెలిపారు. ఏసీబీ, ఈడీ పెట్టినవి తప్పుడు కేసులేనని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా తనపై ఆరు కేసులు పెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గెలిస్తే సీఎం రేసులో కేటీఆర్, కవిత ఉంటారంటూ జరుగుతున్న ప్రచారం తప్పని, కొందరు బుద్ధి తక్కువవాళ్లు చేసే ఇలా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ సీఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, కచ్చితంగా అవుతారని పేర్కొన్నారు. మేడిగడ్డ కొట్టుకుపోవాలని, కేసీఆర్‌కు చెడ్డపేరు రావాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. సంవత్సరం గడిచినా బ్యారేజీకి ఎందుకు మరమ్మతు చేయడం లేదని, బ్యారేజీని వీళ్లే ఏదో చేశారని తనకు అనుమానం ఉందని అన్నారు.

# లోయలో పడ్డ ఆర్మీ వాహనం..

## నలుగురు సైనికులు దుర్మరణం

శ్రీనగర్: జమ్ము కశ్మీర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఆర్మీ ట్రక్కు లోయలో పడిపోవడంతో నలుగురు సైనికులు మృతి చెందారు. ఇద్దరు సైనికులు ప్రమాదం జరిగిన కాసేపటికే చికిత్స పొందుతూ కన్నుమూయగా, చికిత్స పొందుతున్న మరో ముగ్గురిలో ఇద్దరు చనిపోయారు. దాంతో చనిపోయిన సైనికుల సంఖ్య 4కు చేరింది. ఈ విషయాన్ని ఆర్మీ అధికారులు ధృవీకరించారు. శనివారం ఉదయం బాందీపుర జిల్లా సదర్ కూట్ పయెన్ ప్రాంతంలో సైనికులతో ఓ ట్రక్కు వెళ్తోంది. అయితే ఒక్కసారిగా అదుపు తప్పి దొర్లుకుంటూ పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వాళ్లను ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించి మొత్తంగా నలుగురు సైనికులు చనిపోయినట్లు సీనియర్ ఆర్మీ అధికారులు స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. జమ్ము కశ్మీర్‌లో ఈ తరహా ప్రమాదాలు కొత్తేం కాదు. గతేడాది డిసెంబర్‌లో పూంచ్ జిల్లాలో ఇదే తరహాలో ఆర్మీ వాహనం పడిపోయి ఐదుగురు సైనికులు మృతి చెందారు. అంతకు ముందు.. నవంబర్ నెల 4వ తేదీన రాజౌరీ లో జరిగిన యాక్సిడెంట్‌లో ఓ జవాన్ చనిపోయాడు. అదే నెల 2వ తేదీన ఓ కారు రెయిసి జిల్లాలో లోయలో పడిపోయి నెలల పసికందు, తల్లి సహా ముగ్గురు మృతిచెందారు.

# పదేళ్ల ప్రణాళికతో ఆర్గానిక్ కుప్పం

ఈ ప్రణాళికను అమలు చేయనున్నది. నియోజకవర్గంలోని పూర్తి భూ విస్తీర్ణంలో ప్రకృతి సేద్యం జరిగేలా చర్యలు చేపట్టనున్నారు. ముఖ్యంగా బీడు భూముల్ని కూడా ఉత్పాదక క్షేత్రాలుగా తీర్చిదిద్దేలా ప్రణాళిక రూపొందించారు. దేశవ్యాప్తంగా రైతులు పర్యావరణ, వాతావరణ, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆ అవరోధాలను అధిగమించి.. ప్రజల, భూమి ఆరోగ్యం మెరుగుపడేలా ఈ ప్రణాళికను ఒక నమూనాగా అమలు చేయనున్నారు. కుప్పం నియోజకవర్గంలోని 95 పంచాయతీల పరిధిలో 1,15,055 ఎకరాల భూమి ఉండగా, 62,888 ఎకరాల్లోనే ప్రస్తుతం పంటల సాగు జరుగుతోంది. 52,167 ఎకరాలు బీడుగా ఉంది. 60,031 కుటుంబాలకు భూమి ఉంది. ఇందులో 95 శాతం సన్న, చిన్నకారు రైతు కుటుంబాలున్నాయి. 17,328 వ్యవసాయ కార్మిక కుటుంబాలున్నాయి. వీరు జీవనోపాధికి వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు.

**విత్తనం నాటే నుంచి పంట చేతికొచ్చే వరకు..**

2028-29 నాటికి కనీసం 70% మంది రైతులు ప్రకృతి సేద్యంతో రసాయన రహిత వ్యవసాయం చేసేలా, 20% బీడు భూముల్ని సాగులోకి తెచ్చేలా వ్యవసాయశాఖ, రైతుసాధికార సంస్థ ప్రణాళికలు అమలు చేయనున్నాయి. గ్రామైక్య సంఘాలను భాగస్వామ్యం చేసి, 2025-26 నాటికి అన్ని గ్రామాల రైతులను ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించనున్నారు. ప్రీ-మాన్సూన్, డ్రై సోయింగ్ పద్ధతులను ముమ్మరం చేయనున్నారు. 365 రోజులూ నేలను పంటలతో ఉంచడం ద్వారా భూమికి మేలు చేసే సూక్ష్మపోషకాలు వృద్ధి కావడానికి వీలౌవుతుంది. ఇందులో భాగంగా ఏప్రిల్, మే నెలల్లోనూ అనువైన పంటలు సాగు చేయనున్నారు. తద్వారా వాతావరణం, భూమి ఆరోగ్యం మెరుగవుతుందని వ్యవసాయ అధికారులు చెప్తున్నారు. విత్తనం నాటిన దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని రైతులు పాటించేలా చూడనున్నారు. రైతులు పండించే సహజ సేద్య ఉత్పత్తులకు ఫుడ్ బాస్కెట్ ద్వారా పౌష్టికాహారానికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం, ప్రభుత్వ నిర్వహణలోని సంస్థలకు సరఫరా చేయడంపైనా రైతు సాధికార సంస్థ దృష్టి సారించనున్నది.

# 'తెలుగు'లో చదివితే ఉద్యోగాలు రావన్నది అపోహ

## ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి4 : తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులను పూర్తిగా తెలుగు మాధ్యమంలో బోధించేందుకు పెద్ద ఎత్తున కృషి జరగాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిలషించారు. శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పదకోశాలు తెలుగులో మరిన్ని రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆంగ్లం మోజులో పడి తెలుగును నిర్లక్ష్యం చేయడం భావ్యం కాదన్నారు. తెలుగు మీడియంలో చదివితే ఉద్యోగాలు రావన్న అపోహను వీడాలన్నారు. చైనా, జపాన్, దక్షిణ కొరియా తదితర దేశాల్లో ఆయా దేశాల మాతృ భాషల్లోనే విద్య, పరిపాలన సంబంధిత వ్యవహారాలను కొనసాగిస్తూనే అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల సందర్భంగా శనివారం హైటెక్స్‌లోని నోవాటెల్ హోటల్ వేదికగా సాగుతున్న రెండో రోజు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి కీలకోపన్యాసం చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తెలుగు అధికార భాషగా కొనసాగించడంపై మరింత శ్రద్ధ పెట్టాలని కిషన్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో కొనసాగేలా చొరవ చూ పాలన్నారు. న్యాయస్థానాల్లో వాదోపవాదాలు, తీర్పులు సైతం మాతృభాషల్లో వెలువరించాలన్న సంకల్పానికి కేంద్రం పూర్తి మద్దతు ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా మోదీ ప్రభుత్వం మాతృభాషలకు పెద్ద పీఠ వేసిందని, భారతీయ భాషల్లో ఉన్నత విద్య పాఠ్య ప్రణాళికలను, పాఠ్యపుస్తకాలను రూపొందించేందుకు కృషి చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు.

# 8న విశాఖకు ప్రధాని మోదీ

## సాయంత్రం 4.15కు రాక.. రోడ్ షో

## పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## నగరంలో 3 గంటలు ఉండనున్న మోదీ

విశాఖపట్నం, జనవరి 4 : ఈ నెల ఎనిమిదో తేదీన విశాఖకు రానున్న ప్రధాని నరేంద్ర మోదీ మూడు గంటలపాటు వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆ రోజు ఆయన ఢిల్లీ నుంచి బయలుదేరి సాయంత్రం 4.15 గంటలకు విశాఖపట్నంలోని ఐఎన్ఎస డేగా (నేవల్ ఎయిర్‌స్టేషన్)లో దిగుతారు. ఈ సందర్భంగా ప్రధానికి గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు స్వాగతం పలుకుతారు. అనంతరం నేవీ నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గాన 4.45 గంటలకు బయలుదేరి జాతీయ రహదారిలో తాటిచెట్లపాలెం జంక్షన్, సంపత్ వినాయక్ గుడి, దత్తా ఐలాండ్ మీదుగా ఏయూ ఎకనామిక్స్ విభాగం ఎదురుగా ఉన్న వెంకటాద్రి వంటిల్లు వరకూ కాన్వాయ్‌లో వస్తారు. అక్కడి నుంచి ఓపెన్‌టాప్ వాహనంపైకి ఎక్కి త్రీటౌన్ జంక్షన్ మీదుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభా వేదిక వద్దకు చేరుకుంటారు. ఓపెన్‌టాప్ వాహనంపై ప్రధానితోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు ఉంటారు. సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల వరకు ప్రధాని సభా ప్రాంగణంలో ఉంటారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. బహిరంగ సభలో తొలుత గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రసంగాల తర్వాత ప్రధాని ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సాయంత్రం 6.30 గంటలకు సభ ముగిసిన తర్వాత తిరిగి రోడ్డు మార్గాన ఎయిర్‌పోర్టుకు చేరుకుని ఏడు గంటలకు ఢిల్లీ బయలుదేరి వెళతారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

# వాడే ఇంధనం ఆధారంగా వాహనాలకు స్టిక్కర్లు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, జనవరి 4: కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా దేశ రాజధానికి ఆవల ఉన్న ప్రాంతాల్లోని వాహనాలకు కూడా రంగుల స్టిక్కర్లు అతికించే విషయాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. వాహనంలో ఉపయోగించే ఇంధనం ఆధారంగా రాజధాని ప్రాంతంలోని వాహనాలకు రంగుల స్టిక్కర్లను అతికించాలని గతంలో ఆదేశించింది. దాని ప్రకారం పెట్రోలు/సీఎన్‌జీతో నడిచే వాహనాలపై లైట్ బ్లూ కలర్ స్టిక్కర్‌ను, డీజిల్‌తో నడిచే వాహనాలకు ఆరెంజ్ స్టిక్కర్‌ను అతికించాల్సి ఉంటుంది. వాయు నాణ్యత 'పూర్ క్వాలిటీ' అని నివేదిక వచ్చిన రోజుల్లో కాలుష్యాన్ని బాగా వెదజల్లే వాహనాలు ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునేందుకు ఈ స్టిక్కర్లు ఉపయోగపడతాయి. రాజధానికి చుట్టపక్కల ఉన్న రాష్ట్రాల్లో దీన్ని అమలు చేయాలంటూ వచ్చిన ఫిర్యాదులపై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది. రంగుల స్టిక్కర్లను ఇతర రాష్ట్రాలకు కూడా వర్తింపజేసే విషయాన్ని పరిశీలిస్తామని పేర్కొంది.



## వెంకటేశ్వర స్వామికి అత్యంత వైభవంగా శంఖాభిషేకం.

జన సముద్రం న్యూస్ మాచర్ల, జనవరి 4.

ధనుర్మాసం సందర్భంగా శనివారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ ఆవరణలో వేంచేసిన చేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పుష్య మాస శుద్ధ పంచమి శత బిష నక్షత్రాన్ని పురస్కరించుకొని అభిషేకాలలో విశేషమైన అష్టోత్తర శత శంఖాభిషేకం అత్యంత వైభవంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ కొండవీటి రాఘవచార్యులు బృందం నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. 108 మహిళలు ఏకరూప దుస్తులతో స్వామివారికి శంఖముతో అభిషేకములు నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ధనుర్మాస పూజ విశిష్టతను అర్చకులు రాఘవాచార్యులు భక్తులకు వివరించారు. అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజ్-హరిద్వార్ మాచర్ల శాఖ నిర్వాహకులను వేద పండితులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ చైర్మన్ భవనాసి వెంకటేశ్వర్లు, గాయత్రి పరివార్ నిర్వాహకులు కాలంగి నాగేశ్వరరావు, సోమిశెట్టి రామకృష్ణ, నాగరాజు, బచ్చు శ్రీనివాసరావు, ఓబుల్ శెట్టి హనుమంతరావు, కండే శివ పార్వతి,మండవ శివ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కర్రి గంగాధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉచిత హెూమియో శిబిరం



జనసముద్రం న్యూస్: బిక్కవోలు,జనవరి:04 తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో కర్రి గంగాధర్ రెడ్డి(గంగ) పుట్టినరోజు సందర్భంగా విశ్వమానవత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హెూమియో వైద్యం, మరియు యోగ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంనికి గ్రామ ఎన్డీయే నాయకులు మాజీ ఎంపిటిసి నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి,మాజీ సర్పంచ్ మల్లిడి సత్యనారాయణ రెడ్డి,మల్లిడి సుబ్బారెడ్డి,మల్లిడి కనకప్రసాద్ రెడ్డి ,తేతలి సుబ్బారెడ్డి, సప్ప శ్రీనివాస్, సత్తి వెంకటరెడ్డి, మండ సూర్యనారాయణ రెడ్డి, సలుమురి అయ్యప్ప,అనిల్ ఎన్డీయే కార్యకర్తలు వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కొవ్వూరి వెంకటరామారెడ్డి, ఎంపిటిసిలు సబ్బేళ్ళ సుజాతావీరరాఘవరెడ్డి, మెడపాటి ఆనంద్ రెడ్డి,బుల్లి రాజు గారి వెంకటరెడ్డి జిల్లావైస్ ప్రెసిడెంట్ కొవ్వూరి సతీష్ రెడ్డి గ్రామరెడ్డి సంఘము ప్రెసి డెంట్ సబ్బేళ్ళ రామారెడ్డి మరియు చేరువువీధి యూత్ పాల్గొన్నారు.




### ప్రతి ఒక్కరికి పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

### మద్దిరేవుల నెహ్రూ నగర్ నందు ఉపాధి పనిని తనిఖీ చేసిన టి ఏ చంద్రశేఖర్ రెడ్డి

లక్కి రెడ్డి పల్లె జన సముద్రం న్యూస్ జనవరి 4 లక్కిరెడ్డిపల్లి మండలం మద్ది రేవుల గ్రామం నెహ్రు నగర్ నందు ఉపాధి పనిని తనిఖీ చేసిన టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ రెడ్డి ఉపాధి కూలీల తో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రస్తుతం అందరి కి జాబ్ కార్డులు లేనందువలన వారి పేర్లు రాలేదని తర్వాత ఒకటి రెండు వారాల్లో జాబ్ కార్డులు తయారు చేసి వారికి కూడా పని కల్పిస్తామని తెలియజేశాడు గత ప్రభుత్వంలో మద్దిలేవుల గ్రామంలో ఉపాధి పని చేయకపోవడం వలన దాదాపు 238 కార్డులు తొలగించడం జరిగినదని వారందరి ఈ ఆధార్ కార్డులు, బ్యాంక్ అకౌంట్ బుక్కులు తీసుకొని మా ఫీల్డ్ అసిస్టెంట్ మళ్లీ వాళ్ళకి జాబ్ కార్డులు తయారు చేస్తున్నాడని వారికి కూడా రెండు నుంచి మూడు వారాల్లో పని కల్పిస్తామని తెలియజేశాడు ప్రతి ఒక్కరూ ఉదయాన్నే 6 గంటలకు పనికి వచ్చి 10 గంటల వరకు మాత్రమే పనిచే సి వెళ్లవచ్చని తెలియజేసాడు ప్రతి ఒక్కరికి 100 రోజులు పని కల్పిస్తామని చెప్పాడు గతంలో ఉపాధి నిధులు ఉన్నప్పటికీ పని లేక కూలీలు ఇబ్బందులు పడే వాళ్ళని ఇప్పుడు గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, అయినా ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవుతో ఇప్పుడు మన రాష్ట్రమంతా ఉపాధి పనులు జరుగుతున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఎం బాబురెడ్డి , కావలి ఆంజనేయులు మేటి జానకి రమణయ్య, ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు





## కాలేజీ విద్యార్థులకు భోజనం వడ్డించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 4.పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని" ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకూడదని భోజన నిర్వాహకులను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు భోజనం పంచారు. కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అన్ని రకాలుగా సహకరిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జీలుగుమిల్లి జూనియర్ కళాశాల నందు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదుగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ చేసిన సేవలను స్మరిస్తూ, ఇటువంటి గొప్ప మహానీయురాలి పేరు మీద మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేశారు. ఇటువంటి గొప్ప ఆలోచనలను ప్రతిపాదన చేసినటువంటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పథకం అమలు చేసినటువంటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకు న్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేయడమైనది..ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల యాజమాన్యం, బిజెపి నాయకులు చాత్రాతి ప్రసాద్ , కొండపల్లి ప్రసాద్ ,టీడీపీ నాయకులు యాండ్రా రాజేంద్ర , గద్దె సుబ్రహ్మణ్యం కూటమి నాయకులు పాల్గొన్నారు..



## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

కాశీ నగరం అప్పారావు సర్కిల్: జనసముద్రం న్యూస్ ,జనవరి 04

ఏ పీ లో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, 04-01-25,శనివారం ప్రారంభించారు. ముందుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పాయ కాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన మంత్రి లోకేశ్.. తరగతి గదులు, కెమిస్ట్రీ ల్యాబ్ పరిశీలిం చారు. అనంతరం క్లాస్ రూముల్లో విద్యార్థినిలతో కాసేపు ముచ్చ టించారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళా శాలల్లో చదువుకుంటున్న 1,48,419 మంది ఇంటర్మీ డియట్ విద్యార్థులకు భోజనం అందించాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు 04-01-25 నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథ కాన్ని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కళాశాలల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అయితే డొక్కా సీతక్క మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. "విద్యా ర్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైన దశ. మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు ఇప్పటి నుంచే దూరంగా ఉండటం అలవాటు చేసుకో వాలి. డ్రగ్స్ వాతావరణం మీ పరిసరాల్లో ఎక్కడ కనిపించినా వెంటనే ప్రభుత్వాన్ని అప్రమత్తం



చేయండి. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేస్తున్నాం. మీరంతా బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలి. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా కృషి చేస్తున్నాం. మీలో ఒక్కడిగా నన్నూ భావించి ఏం చేస్తే బాగుంటుందో సలహాలు సూచనలు ఇవ్వండి. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని" చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూని యర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేశారు. దీని కోసం ఈ ఏడాదికి రూ. 29.39 కోట్లు విడుదల చేయగా.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 85.84 కోట్ల నిధులు కేటాయించారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం చాలా ఆనందంగా ఉంది

### -వెంకటశివుడు యాదవ్, గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు ఈశ్వర్

జనసముద్రం న్యూస్ 04 జనవరి ( గుత్తి )విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి భవిష్యత్తులో మీ కుటుంబాన్ని, సమాజాన్ని బాగా చూసుకోవాలి,అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మరియు గుమ్మనూరు ఈశ్వర్ గతంలో టిడిపి ప్రభుత్వహయాంలో జూనియర్ కాలేజీలలో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన పథకం. విద్యాశాఖమంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాలతో మళ్ళీ ఇప్పుడు రాష్ట్రంలో ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం క్రింద మధ్యాహ్నం పూట భోజన సదుపాయం కల్పించడం జరిగిందని అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు.శనివారం రోజు గుత్తి పట్టణంలో ఉన్నంటువంటి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఈ రోజు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, రుచికరమైన ఆరోగ్యకరమైన పోషక విలువలతో




కూడిన ఆహారం అందించడం మా ప్రభుత్వ లక్ష్యమని వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. అనంతరం వెంకటసుడు యాదవ్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ డీఈవో ప్రసాద్ బాబు కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హైందవ శంఖారావానికి తరలిరండి జిలుగుమీల్లి మండలం నుంచి ప్రత్యేక పిలుపు



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

రేపు అనగా ఆదివారం విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావానికి మన గ్రామం నుండి కూడా అధిక సంఖ్యలో పాల్గొంటారని ఆశిస్తున్నాము. మన హిందూ దేవాలయాల పరిరక్షణ కు మనమందరం, ఈ బహిరంగ సభలో అధిక సంఖ్య లో పాల్గొని, మన హిందూ ఐక్యమత్యాన్ని మరియు బలా న్ని చూపిస్తారని మనవి . మనకు ఏదైనా ఇబ్బంది వచ్చినా ఆపదలో ఉన్న ముందుగా మనం ఆ భగవంతుడుని వేడుకుం టాము .కానీ ఆ భగవంతుడు ఉండే ఆలయాలకే ముప్పు ఏర్పడుతుందంటే మనమందరం ఖచ్చితంగా కలిసికట్టు గా ఎదుర్కోవాలి .మన ఆలయాలను కాపాడుకోవాలంటే మన మొదటి మెట్టు ఈ హైందవ శంఖారావం .కావున మన వంతుగా ప్రతి హిందువు, ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక వ్యక్తి అయినా ఈ హైందవ శంఖారావం లో పాల్గొంటారని కోరి కోరి ప్రార్థిస్తున్నా%శీ% జైశ్రీరామ్ ఓం నమః శివాయ




## గ్రామసభల ద్వారానే భూ సమస్యల పరిష్కారం తాసిల్దార్ శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లె జన సముద్రం న్యూస్ జనవరి 4

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగ పల్లె సచివాలయం నందు శనివారం 10 గంటలకు జరిగిన గ్రామసభ నందు తాసిల్దార్ శ్రీనివాసులు పాల్గొని భూ సమస్యలు గ్రామ సభల ద్వారా, పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించాడు గత ప్రభుత్వంలో ఆన్లైన్ ఒకరి పేరుతో భూమి ఇంకొకరి పేరుతో పేరుతో ఉన్నాయి విస్తీర్ణంలో వ్యత్యాసం , భూమి కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లు మార్పిడి అలాంటి సమస్యలన్నీ అర్జీల రూపంలో ఇక్కడ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము అన్నారు ఇంతకుమునిపించినటువంటి గ్రామసభలో అర్జీలను కొన్నింటిని పరిష్కరించామని ఇప్పుడు ఇచ్చినటువంటి అర్జీలను కూడా మీ ఊరికి మీ భూమి దగ్గరికి వచ్చి మీ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు మండల సర్వేయర్ మదన్మోహన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సిరి బాబు రజనీష్ రెడ్డి వేణు గ్రామ రెవెన్యూ అధికారి కృష్ణప్ప గ్రామ సర్వేయర్ ఇషాక్ మహిళా పోలీస్ నందిని హార్టికల్చర్ అసిస్టెంట్ లావణ్య వీఆర్ఏ చక్రపాణి తెలుగు దేశం పార్టీ నాయకులు ఎం బాబుల్ రెడ్డి, కావలి ఆంజనేయులు, వివేకానంద రెడ్డి, రామరాజు, వట్టి కాళ్ళ వెంకటరమణ, వట్టికాళ్ల బాలకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, కట్టమీద ఆంజనేయులు, సుంకర వెంకటరమణ, జానకిడు నాగసాయి, గంటా సుదర్శన్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## కారంపూడి లో నూతన సీసీ రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ సరస్వతీ- బాలు నాయక్

జనసముద్రంన్యూస్, జనవరి 4.పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని స్థానిక తండా కాలనీలో సీసీ రోడ్ పనులను శనివారం ఆ గ్రామ సర్పంచ్ సరస్వతి - బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి గ్రాంట్స్ లు రావడంతో సీసీ రోడ్ పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు లేని చోట సీసీ రోడ్లు వేస్తున్నామని సర్పంచ్ సరస్వతి- బాలు నాయక్ తెలిపారు. నాణ్యత గల పనులు చేస్తున్నామని వారు అన్నారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చొరవతో మేజర్ పంచాయతీ అయినా కారంపూడిని అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నాగుల నాయక్, కటికల బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బ్యాట్మెంటన్ లో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు అందజేసిన సిఐ కొండారెడ్డి,ఎస్ఐ రవీంద్రబాబు

లక్కిరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ జనవరి 4

లక్కిరెడ్డిపల్లి మండలంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ అధికారుల ఆద్వర్యంలో జరిగిన బ్యాట్మెంటన్ టోర్నమెంట్ సందర్భంగా అందులో గెలుపొందిన క్రీడాకారులకు ఒకటవ,ద్వితీయ,త్రితీయ బహుమతులను లక్కిరెడ్డిపల్లి సిఐ కొండారెడ్డి, ఎస్సై రవీంద్రబాబు చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది,ఆలాగే ఈ కార్యక్రమంలో క్రీడాకారులను ఎస్సై గారు ప్రోత్సహిస్తూ ఇలాంటి విజయాలతో జాతీయ స్థాయిలో ఎదగాలని ఈ వేదిక ద్వారా ఆకర్షిస్తూ మీ అందరికీ అండగా నిలిచి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ కార్యదర్శి ఎస్ఎండి సేఫినాయక్, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు

# రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

# డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి. 04.

విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కృషి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని.. సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు బాగా చదువుకోవాలి... విద్యావ్యవస్థలో మంత్రి లోకేష్ తీసుకొస్తున్న మార్పులు... విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయి నందివాడ మండలం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కృషి కృషి చేస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంచి సంకల్పంతో మంత్రి లోకేష్ తీసుకొస్తున్న మార్పులు విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నందివాడ మండలం రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం మధ్యాహ్నం ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడిన ఎమ్మెల్యే రాము... పలువురు విద్యార్థులకు స్వయంగా భోజనాన్ని వడ్డిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... విద్యార్థులకు ఎంతో కీలకమైన ఇంటర్మీడియట్ దశలో.. మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా కూటమి ప్రభుత్వం... ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.తల్లిదండ్రులు కూడా తమ ఆలోచనలు మార్పు తెచ్చుకొని బాలికలను సైతం చదివిస్తే వారు గొప్ప స్థాయికి చేరుకుంటారన్నారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని తల్లిదండ్రులు చదువులో బాలికలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కీలకమైన ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా.. బాగా చదువుకుని గొప్ప స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. మంచి సంకల్పంతో మంత్రి లోకేష్ ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము హార్షం వ్యక్తం చేశారు.అనంతరం కళాశాల అభివృద్ధికి కృషి చేసిన మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జీలను అధ్యాపకులు మరియు గ్రామ పెద్దలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసరావు, గ్రామ పెద్దలుపాలడుగు నానరావు, ఎంఈఓ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్ కానూరు వెంకటేశ్వరరావు,వైస్ ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీనివాస రావు, హై స్కూల్ వైస్ ప్రిన్సిపల్ లలిత కుమారి, కళాశాల లెక్చరర్స్ కావూరి నిర్మల కుమార్,బుజ్జిబాబు,సింధూర,భాగ్యలత,శాంత కుమారి, నరసింహారావు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటలకు ఘనజీవామృతం ఘనమైన ఎరువు

సంబేపల్లి – జనసముద్రం న్యూస్ జనవరి,4

సంబేపల్లి మండలం పాపన్న గారి పల్లె రామకృష్ణ రైతు పొలంలో 400 కేజీల ఘన జీవామృతం తయారు చేస్తూ డివిజన్ మోడల్ మేకింగ్ ట్రైనర్ సుబ్రమణ్యమాచారి మాట్లాడుతూ ఘనజీవామృతం రైతులు పంటలకు వాడడం వల్ల రైతులు కృత్రిమ ఎరువులు వాడాల్సిన అవసరం ఉండదు గాలిలోనే తేమనుగ్రహించి మొక్క వేరు వ్యవస్థ కి ఇస్తుంది అలాగే నేలను గుల్లపరచడంలో ప్రధాన భూమిక పోషిస్తుంది ఇందులో దేశి ఆవు పేడ.200 కేజీలు దేశి ఆవు మూత్రం. ఐదు లీటర్లు బెల్లము రెండు కేజీలు. ద్విదల పొప్పుల పిండి రెండు కేజీలు. పిడికెడు గట్టు మట్టి లేదా పుట్ట మట్టి వీటి అన్నిటి మిశ్రమాన్ని పిడకలుగా తయారు చేసుకుని ఏడు రోజులు నీడలో ఆరబెట్టిన తర్వాత పంట పొలాలకు వాడుకోవచ్చు ప్రకృతి వ్యవసాయంలో ప్రతి ఒక రైతు తమ తమ పొలాల్లో ఏకపంటను కాకుండా బహుళ పంటలు పండించాలని అలాంటి పంటలలో ప్రకృతి వ్యవసాయ విధానలు పాటించడం వల్ల రైతుకు పెట్టుబడులు తగ్గి సమాంతర దిగుబడి వస్తుంది అలాగే ప్రకృతిలో గాలి నీరు భూమి కలుస్తామవ్వకుండా ఉండడంవల్ల జీవో వైవిధ్యం జరుగుతుంది అలాగే ప్రకృతి వ్యవసాయ విధానం వల్ల పండించిన పంటలు మంచి పోషకాలు కలిగిన ఉత్పత్తులను పొందడం వాటిని మానవాళి ఆహారంగా తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉండుటకు దోహదపడతాయి ప్రస్తుత సీజన్లో నేటి సదుపాయం ఉన్న రైతులు 20 సెంట్లు లో ఏటీఎం మోడల్ వేసుకోవాలని ఇందులో గడ్డ జాతి అయినటువంటి క్యారెట్. ముల్లంగి. బీట్రూట్ మరియు ఆకుకూరలు కూరగాయలు మొక్కజొన్న కాకర బీర లాంటి ఉత్పత్తులని నిరంతరం పొందడం వల్ల



ఆదాయం పొందే అవకాశం ఉన్నందున రైతులు ఏటీఎం మోడల్ ప్రతి ఒక్క రైతు ఈ విధానం పాటించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతులు. యూనిట్ ఇన్చార్జిలు ఐసిఆర్పిలు. ప్రకృతి వ్యవసాయ మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దాతల సహాయం తో శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద

# కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం





జనసముద్రంన్యూస్, జనవరి 4.

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలు దేవరశెట్టి మల్లికార్జున రావు ధర్మపత్ని పార్వతి దేవి, కాసుల రామ లక్ష్మయ్య ధర్మపత్ని లక్ష్మీ వెంకట పద్మావతి, మద్దు హనుమంతరావు ధర్మపత్ని హైమావతి, కొత్తూరి శ్రీనివాసరావు ధర్మపత్ని అంజనీకుమారి, నాగ నాగేశ్వరరావు ధర్మపత్ని గంగమ్మ, బొగ్గవరపు అమర నాగ సుబ్బారావు ధర్మపత్ని గజలక్ష్మి వీరి సహకారంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ నిర్వహించడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిడుగురాళ్ల ఆర్యవైశ్య నాయకులు జూలకంటి సుబ్రహ్మణ్యం, అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి , ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి , కొల్లిపోర వెంకటలక్ష్మి కుమారి, చిన్ని అనంతలక్ష్మి, గుండా ప్రసన్న, చింతల శారద, ఊటుకూరి వాణి, ఆత్మకూరి లక్ష్మి , చిట్టిప్రోలు కృష్ణకుమారి, పల్లా పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# టిడిపి కార్యకర్త గొర్రెమల్ల ఆవులయ్యకు

# ఆర్థిక సహాయం చేసిన టిడిపి నాయకులు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 4. పల్నాడు జిల్లా కారెంపూడి మండలంలోని చిన్న కొదమగుండ్ల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గొర్రెమల్ల ఆవులయ్య కి చెందిన కూల్ డ్రింక్ షాప్ ను శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టారు. శనివారం ఉదయం విషయం తెలుసుకున్న టిడిపి నేతలు షాపును పరిశీలించి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి షాపు తగలబడిన విషయాన్ని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధితుడికి పదివేల రూపాయలు తక్షణసాయంగా టిడిపి నాయకులు అందజేశారు.

## గిరిజన హక్కుల కోసం చేసే

## నిరాహారదీక్ష ను విజయవంతం చేయండి: సైదానాయక్



విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, జనవరి 4. రాష్ట్రంలో గిరిజనులు తమ హక్కులు సాధించుకునేందుకు ఈ నెల 6 న మాచర్ల పట్టణంలోని పార్క్ సెంటర్ లో చేపట్టే ఒక్క రోజు నిరాహారదీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర గిరిజన హక్కుల పోరాట సమితి నాయకుడు ధానావత్ సైదానాయక్ కోరారు.శుక్రవారం పెద్ద అనుపు చెంచుకాలనీ లో విలేకరులతో మాట్లాడారు. సైదానాయక్ మాట్లాడుతూ ఏపీ ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పడినా గిరిజనులకు రాజకీయ రంగంలో సరైన ప్రాధాన్యత లేదన్నారు. సుగాలీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.టీటీడీ దేవస్థానంలో సుగాలీలకు ప్రత్యేక స్థానం కేటాయించాలన్నారు.



## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 4.మాచర్ల పట్టణం లోని ఎస్. కె. బి. ఆర్. జూనియర్ కాలేజి లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుఇంటర్ విద్యార్థులకు అమలు చేసిన గొప్పవరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,మాచర్ల మున్సిపల్ ఛైర్మన్పోలూరి నరసింహరావు, కొమెర ఆనంతరాములు, టీడీపి నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, మద్దిగపు పెద్ద వెంకటరామిరెడ్డి ,కంభంపాటి అనిల్ కుమార్, మాచర్ల వాసు,గుండాల శ్రీనుమరియు కాలేజ్ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ ,టీడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనటం జరిగింది.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన పంగులూరి.అంజయ్య, గోళ్ళ సురేష్ యాదవ్

జనసముద్రంన్యూస్, జనవరి 4.

పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని గాదేవారిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సుంకర లాజర్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. శనివారం విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు గ్రామానికి వెళ్ళి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పదివేలు ఆర్థికసహాయం అందించడం జరిగింది. వారి కుటుంబానికి పార్టీ అన్నివిధాలుగా అండగా వుంటుంది అని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పంగులూరి అంజయ్య , జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, బీసీ సెల్ అధికార ప్రతినిధి గోరంట్ల నాగేశ్వర రావు, దోర్నాల బ్రహ్మ రెడ్డి, నాగిరెడ్డి, ఆంజినేయులు టీహెచ్.జానీ తదితరులు పాల్గొన్నారు.



## 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చాలని సీడీపీవో పద్మావతి తెలిపారు.

పుల్లల చెరువు,జనవరి 4 జన సముద్రం న్యూస్.

మండలకేంద్రమైన పుల్లల చెరువు లోని ఎస్సీ 2 అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ దే పూర్వప్రాథమిక విద్య కార్యక్రమం శనివారం జరిగింది.ఈ సందర్భంగా సీడీపీవో పద్మావతి మాట్లాడుతూ,అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామని ఆమె తెలిపారు.చిన్నారులకు ఆటపాటలతో చక్కని విద్యను అందిస్తున్నామన్నారు.అంగన్వాడీ కేంద్రంలో ఫ్రీ స్కూల్ పిల్లల తల్లులు,గ్రామపెద్దల ను ఆహ్వానించి పిల్లల బాల్యంలో జరిగే అభివృద్ధిని వివరించి,అదేవిధంగా శారీరక అభివృద్ధి,బాషాభివృద్ధి, మేధాభివృద్ధి,,గణిత భివృద్ధి ఏ విధంగా ఉంది తల్లులకు తెలియజేస్తామన్నారు.ఈ సీసీఈ గురించి ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ శివలక్ష్మి,ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్. వెంకటరావు, అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## టిడిపి సీనియర్ నాయకులు పిచ్చయ్య మృతి

### నివాళులర్పించిన ఏరీక్షన్ బాబు.

పుల్ల చెరువు, జనవరి 4 జనసముద్రం న్యూస్.మండలకేంద్రమైన పుల్లల చెరువు పట్టణ టిడిపి సీనియర్ నాయకులు పసుపులేటి.పిచ్చయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.గత కొద్ది కాలంగా పిచ్చయ్య అనారోగ్యంతో బాధప దుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎర్రగొండపాలెం నియజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి.ఏరీక్షన్ బాబు పిచ్చయ్య భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.పిచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి,పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.పిచ్చయ్య పార్టీకోసం ఎనలేని సేవ చేశారని,ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని ఇంచార్జి ఏరీక్షన్ బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకర్ల.కోటయ్య,టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల .ప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు శనగా. నారాయణ రెడ్డి,బోగోలు. వెంకట. సుబ్బారెడ్డి, ఎం. లక్ష్మీ నారాయణ,కె.కుమారస్వామి,ఎంపిటిసి ఎం.రాధాకృష్ణ, జనసేన మండల అధ్యక్షులు కొతారి.అచ్చయ్య,పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# తక్షణం బకాయి పడ్డ వేతనం చెల్లించాలి

జనసముద్రం న్యూస్,ఉక్కునగరం,విశాఖపట్నం, డిసెంబర్4

విశాఖ స్టీల్ కార్మికులకు తక్షణం బకాయి పడ్డ వేతనం చెల్లించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ ప్లాంట్ అన్ని విభాగాల్లోనూ విభాగాధిపతి కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించి అనంతరం విభాగాధిపతికి వినతి పత్రం అందజేశారు. ధర్నాలో పెద్ద ఎత్తున ప్రభుత్వ యాజమాన్యాలకు వ్యతిరేకంగా స్టీల్ కార్మిక వర్గం నినదించారు.ఈ సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం వద్ద కార్మికులకు చెల్లించాల్సిన వేత్తనాలకు సరిపడే ధనం ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాలతో కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలపై కక్షపూరితంగానే యాజమాన్యం వ్యవహరిస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను తన తాబేదారులకు కట్టబెట్టడం కోసమే ఇటువంటి చర్యలకు దిగిందని వారు వివరించారు. పూర్తిస్థాయి ఉత్పత్తి చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మిక వర్గాన్ని కించపరిచే విధంగా నేడు యాజమాన్యం వ్యవహరిస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం దీనికి సొంత గనులు కేటాయించకుండా అనేక అడ్డంకులను సృష్టిస్తూ నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వానికి సకాలంలో వడ్డీలు, జి ఎస్ టి తదితర రూపాలలో ధనం సమకూరుస్తున్న ఆంధ్ర ప్రజలపై వివక్షతతోనే చేస్తున్నారని వారు అన్నారు. కనుక దీనిని అడ్డుకోవడం కోసం రేపు (5-1-25) ఆదివారం అన్ని నిర్వాసిత గ్రామాల్లోనూ, ఉక్కు నగరంలో పాదయాత్రలో నిర్వహించి ప్రజా చైతన్యం తోనే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. అలాగే ఆరో తారీఖున చలో కలెక్టరేట్,



ఏడవ తారీకు ను విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని ప్రధాన డిమాండ్ తో రిలే నిరాహార దీక్ష శిబిరంలో పెద్ద ఎత్తున 36 గంటలు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ పోరాట కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు కే ఎస్ ఎన్ రావు, జె అయోధ్యరామ్, రమణమూర్తి, టివి కె రాజు, వి ప్రసాద్ తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## డిజైన్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని పరిశీలించిన హస్తకళా అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మీ

విజయపురిసౌత్: జనసముద్రం న్యూస్, జనవరి 4.

మాచర్ల మండలం కొత్తూరు గ్రామంలో హస్త కళా సేవా కేంద్రం,కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సిహెచ్ సీడీఎస్ కార్యక్రమంలో భాగంగా ఆప్టికో వారి ఆధ్వర్యంలో జరుగుతున్న హస్త కళాకారుల డిజైన్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని విజయవాడ అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి శనివారం పరిశీలించారు.అనంతరం అపర్ణలక్ష్మి మాట్లాడుతూ కొత్తూరు లో చేనేత పరిశ్రమ తో పాటు హస్తకళల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందడం గర్వించదగ్గ విషయం అన్నారు.టై అండ్ డై హస్తకళారులు వృత్తిలో నైపుణ్యతను ప్రదర్శించాలన్నారు.హస్తకళాకారుల అభివృద్ధి కి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హస్త కళా సేవా కేంద్రం విజయవాడ పీడీ సుధీర్ కుమార్,పున్నా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి. 04.

కూచిపూడి,అమరావతిల వైభవం ఉట్టి పడేలా..విమానాశ్రయం నూతన టెర్మినల్ బిల్డింగ్జూన్ లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడులినిర్మాణ పనులను పరిశీలించిన... కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేని నాని, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామునవ్యాంధ్రకు తలమానికంగా ఉన్న విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిర్మిస్తున్న నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ను అమరావతి, కూచిపూడిల వైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దేలా రూపొందించిన సరికొత్త డిజైన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.టెర్మినల్ బిల్డింగ్ పనులు 50 శాతం పూర్తి కావడంతో ఆర్కిటెక్చరల్ డిజైన్లను శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫైనల్ చేశారు. టెర్మినల్ బిల్డింగ్ ఎలివేషన్ ఒకే మాదిరిగానే ఉన్నా థీమ్ మారుతుంది. టెర్మినల్ ముందు, వెనుక, లోపల, బయట పూర్తిగా కూచిపూడి వైభవం కనిపించేలా ఉంటుంది. దేశ విదేశాల నుంచి వచ్చే వారికి కూచిపూడి గొప్పతనాన్ని వివరించేలా ఎయిర్పోర్టులో కూచిపూడి భంగిమలు ఉంటాయి. అమరావతి రాజధాని స్థూపాలు, ధర్మచక్రాలు టెర్మినల్ బిల్డింగ్లో కనిపిస్తాయి. ఓవైపు కూచిపూడి, మరోవైపు అమరావతిల విశిష్టతల కలబోతతో ఉట్టిపడే సరికొత్త డిజైన్లు ఆకర్షిస్తున్నాయి. టెర్మినల్ బిల్డింగ్ పనులు 50 శాతం పూర్తి కావటంతో జూన్ నెలాఖరుకల్లా నూతన టెర్మినల్ బిల్డింగ్ను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంటుంది. నూతన టెర్మినల్ భవనం నిర్మాణ పనులు జూన్లోపు పూర్తి చేయాలని అధికారులను కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్నాయుడు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం టెర్మినల్ నిర్మాణ పనులను ఎంపీ కేశినేని శివనాథ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి ఆయన పరిశీలించారు. అధికారులు నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. ఎయిర్పోర్టు డైరెక్టర్ లక్ష్మీకాంత్రెడ్డి పాల్గొన్నారు.



## 5వ జిల్లా స్థాయి (దివ్యాంగ) పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2025 మరియు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల ఎంపికలు

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం, డిసంబర్ 4,

ఫిబ్రవరి 17-20 తేదీలలో తమిళనాడులోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం, చెన్నైలోని జరగబోయే 23వ జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2025 గాను 7వ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2025 ఎంపికగాను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ విశాఖపట్నం వారి సహకారం తో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం వారు నిర్వహిస్తున్న జనవరి 10 తేదీన "పోలీస్ బ్యారెక్స్ క్రీడామైదానంలో 5వ జిల్లా స్థాయి పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2025 రాష్ట్ర స్థాయి ఎంపికలు" జరగనున్నాయి" ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉన్న ప్రతి దివ్యాంగ క్రీడాకారులు (పారా క్రీడాకారులు) జనవరి 8 వ తేదీలోగా తమ పేర్లులను నమోదు చేసుకోవాల్సిందిగా సంప్రదించవల్సిన నెంబర్లు 9390131777, 96524 58901 పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం గౌరవఅధ్యక్ష,ఉపాధ్యక్షుడు కార్యదర్శులు డాక్టర్ సితల్ మదన్,ఆవల రమేష్, రామస్వామి. తదితరులు తెలిపారు.





## మహిళల ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కార్యక్రమం.

జన సముద్రం న్యూస్ మాచర్ల జనవరి 4.నేడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల యందు సీనియర్ మహిళా వైద్యురాలు డాక్టర్ విజయ కుమారి మరియు మారేపల్లి భవ్యశ్రీ లచే" మహిళల ఆరోగ్య సంరక్షణ" అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆడపిల్లలకు వయసుతోపాటు ఏర్పడే అనేక సమస్యల పట్ల అవగాహన కలిగి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే తల్లితో మరియు ఉపాధ్యాయునితో చర్చించి ముందస్తుగానే సమస్యలు లేకుండా చేసుకోవాలని డాక్టర్ మారేపల్లి భవ్యశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డిలక్ష్మి, రాధా, డాక్టర్ కొండవీటి రామకోటయ్య, నాగూర్ వలి, కెసిపి వాసు, మస్తాన్ వలి సాంబశివరావు, ఆలేటి కోటేశ్వరరావు, సత్య ప్రసాద్, బంగారు మాణిక్యాల బాబు, ప్రోగ్రాం కన్వీనర్ మారేపల్లి లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సకినా బేగం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.





## వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు రాష్ట్ర అంబేద్కర్ సేవ సమితి అధ్యక్షుడు పోలంరెడ్డి మల్లికార్జున



చిట్వేల్ జనవరి 3 జనసముద్రం న్యూస్

రైల్వే కోడూర్ నియోజకవర్గం నుండి ఐదు మండలాల నుండి అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు పోలంరెడ్డి మల్లికార్జున ఆధ్వర్యంలో ఈరోజు వైయస్సార్ కడప జిల్లాకు వచ్చిన ఎస్సీ వర్గీకరణ కమిషన్ కు ఢిల్లీ నుండి వచ్చిన వన్ కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ఐఏఎస్ రిటైర్డ్ కి కలెక్టర్ సభా భవనంలో సమావేశం లో ఉన్న శుభ సందర్భంగా ఈరోజు3, 1,2025 వ. తేదీన కడప కొత్త కలెక్టర్ ఆఫీస్ లో ఎస్సీ మాల ఎస్సీ మాదిగ సోదరులు ఐక్యతంగా ఉండాలని వర్గీకరణ ఆపాలని వారికి వినతి పత్రం జరిగినది దళిత సోదరులు ఐక్యత ముద్దు వర్గీకరణ వద్దు అంటూ అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ కమిషన్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోలంరెడ్డి మల్లికార్జున మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ దళిత కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాకి చంద్రమోహన్ అంబేద్కర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు పందికాళ్ళ ఎర్రయ్య మాల మహానాడు నాయకులు బండ్ల జయరాజ్ బండి పుల్లయ్య చిట్టిబాబు మాల మహానాడు ఎన్ వి వెంకటసుబ్బయ్య తదితరులు మాల సంఘ నాయకులు మాలల దళిత నాయకులు పారి సంఖ్యలో పాల్గొనడం జరిగినది



## సుమన్ టీవీ డైరీని ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

### జిల్లాలోని పాత్రికేయుల సేవలు అమోఘం

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

మదనపల్లి, జనసముద్రం న్యూస్ జనవరి 4:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారంమదనపల్లె పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు 2025-సుమన్ టీవీ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల సేవలు అమోఘమన్నారు. దేశం,రాష్ట్రం, నలుమూలల ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో వార్తలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లడం పాత్రికేయుల కృషి అభినందనీయమన్నారు. అన్నమయ్య జిల్లాలోని పాత్రికేయులు వాస్తవాలను ప్రజలకు చేరవేసి మంచి గుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాలోని సుమన్ టీవీ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## కాపు యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించిన తాసిల్దార్ మోహనకృష్ణ ఉమా మహేశ్వర్ రెడ్డి

చిట్వేల్ జనవరి 3 జనసముద్రం న్యూస్

చిట్వేల్ మండలంలోని చిట్వేలి,బ్రాహ్మణ వీధి,పాత చిట్వేలి, %ఎం%, అగ్రహారం గ్రామం లో నివాసం ఉంటున్నా అగ్ని కుల క్షత్రియ,వన్నీ కుల క్షత్రియ,పల్లి రెడ్డి, పల్లి కాపు, వన్నీ రెడ్డి, వన్నీ కాపు వర్గం కు చెందిన సుమారు 1500 కుటుంబాలుకు చెందిన యువకులు చిట్వేలి మండల తహసీల్దార్ మోహన్ కృష్ణ మరియు చిట్వేలి సర్పంచ్ చౌడ వరం ఉమా మహేష్ రెడ్డి చే యూనియన్ క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో %ఎం% అగ్రహారం సర్పంచ్ ప్రసాద్ రెడ్డి మరియు వార్డుమెంబెర్స్ యూనియన్ సభ్యులు ,పోలూరు నరసింహ, తోట వెంకటేష్,మోసాటి హరి కొండాపురం గణేష్ మరియు గ్రామ ప్రజలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యూనియన్ తరపున అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు.



## జన సముద్రం న్యూస్ దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన బంగారుపాళ్యం సిఐ

జన సముద్రం న్యూస్ జనవరి 4 చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాళ్యం మండలంజనసముద్రం నూతన సంవత్సర 20 25 క్యాలెండర్ బంగారుపాళ్యం మండలం సీఐ కత్తి శ్రీనివాసులు శనివారము క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో బంగారు పాళ్యం మండలం జనసముద్రం న్యూస్ దినపత్రిక రిపోర్టర్ కె వెంకటేష్ పాల్గొన్నారు





## ఏకే సోలార్ ఏజెన్సీస్ ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 4:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రాయచోటి పట్టణంలోని జామియా మసీద్, తానా సర్కిల్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన ఏకే సోలార్ ఏజెన్సీస్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి పట్టణంలో సోలార్ ఏజెన్సీస్ ఏర్పాటు చేయడం ఎంతో శుభప్రధమన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్ ను వినియోగించాలన్నారు. సోలార్ విద్యుత్ వాడటం వల్ల ప్రతి ఒక్కరు డబ్బు ఆదా చేయవచ్చునన్నారు.



## అండర్ బ్రిడ్జి పనులు పరిశీలించిన వైసిపి నాయకులు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 4 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణము నందు కే బుడుగుంటపల్లి అండర్ బ్రిడ్జి పనులను వైస్ ఎంపీపీ, ధ్వజ రెడ్డి, గుంతకల్ రైల్వే, DRUCC సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, కే బుడుగుంట పల్లి సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్ CH రమేష్, సర్పంచ్ సంఘనాయకులు హరిక్రిష్ణ రెడ్డి అనంతరాజంపేట MPTC మల్లి, వార్డ్ సభ్యులు కన్నయ్య, ఫరూక్,వైఎస్ఆర్సిపి నాయకులు. రైల్వే అండర్ బ్రిడ్జి పనుల స్థితి గతులను కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు




## నేడు అశ్వంత్ వర్మ పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్నదానం

జన సముద్రం న్యూస్ జనవరి 0 4 కాశీ నగరం అప్పారావు సర్కిల్

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో వారి పల్లి మండలం వైకోట గ్రామపంచాయతీ చెన్నరాజుపోడు గ్రామం మజర సున్నపురాళ్లపల్లె వాస్తవ్యులు గంగరాజు వెంకట్రామరాజు గంగరాజు గీతా, దంపతుల ముద్దుల కుమారుడు గంగరాజు అశ్వంత్ వర్మ పుట్టినరోజు సందర్భంగా గొప్ప దయాదాత్ర హృదయముతో పేదల ఆకలి తీర్చాలని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు గొప్ప అన్నదానం జరిపిస్తున్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

### హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 4 హుజురాబాద్)

ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు చాలావరకు నివారించవచ్చని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ అన్నారు. శనివారం రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా అంబేద్కర్ చౌరస్తాలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతుందని, వేగాన్ని తగ్గించి సురక్షితమైన ప్రయాణం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా ఉంటాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతోనే చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనం నడిపేప్పుడు వాహనదారుని నమ్ముకొని ఉన్న కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఏ ఎస్ ఐ కమల, పోలీస్ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ ఓ సి పంపిణీ

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 4 హుజురాబాద్) వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ చెక్కులు రావడం జరిగింది. మండలంలోని బేతిగల్ గ్రామనికి చెందిన ఉప్పరవేన రంజిత్ సీఎంఆర్ఎఫ్ చెక్ (18.000) నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల శ్రీకాంత్ సీఎంఆర్ఎఫ్ చెకు (44.000) పోతిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన మునిగాల స్వర్ణలత కు ఎల్ ఓ సి (90.000),లు రాగ,హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు గారి చేతుల మీదిగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పోతనవేన సతీష్ కుమార్, కర్ర తిరుపతి రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, చొక్కా రావు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, చింతల హరీష్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి,కంకణాల జగదీశ్ రెడ్డి, మడ్డి అనిల్, విద్యాసాగర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# దృఢ సంకల్పం తోడు దైవ సంకల్పం

## స్వామి రూపంలో దైవం అందిస్తున్న అన్న ప్రసాదం



కాశీ నగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ జనవరి 04

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె సమీపంలోని పెద్దఓరంపాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 సమీపంలో అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు జన్మించారు పాణ్యం సుబ్రమణ్యం స్వామి వారి దృఢ సంకల్పం కు దైవ సంకల్పం తోడై అన్నదాతగా కొనసాగుతున్నారు సుబ్రహ్మణ్యం స్వామి వారి జన్మస్థలం అప్పారావు సర్కిల్ కాసీనగరం ప్రాథమిక విద్యార్థి దశ నుంచి పక్కవారికి సహాయం అందించాలి అన్న ఆలోచనలతో కొనసాగుతూ ప్రాథమిక విద్యార్థి దశ నుండి తోటి విద్యార్థులకు సహాయం అందిస్తూ తన విద్యా అభ్యాసం ప్రాథమిక విద్య ఒకటి రెండు తరగతులు పాపిరెడ్డి పల్లె మెయిన్ పాఠశాలలోనూ మూడు నాలుగు ఐదు తరగతులు ప్రభుత్వ మండల కేంద్రంలో విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణములో కొనసాగించారు ఆరు ఏడు తరగతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓబులువారిపల్లి మండల ప్రధాన స్కూలులో కొనసాగింది 8 ,9 తరగతులు జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ముక్కా వారి పల్లె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగింది, పదవ తరగతి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన కేంద్రంలో కొనసాగింది కళాశాల విద్య అభ్యాసం ప్రభుత్వ జూనియర్ కళాశాల రైల్వే కోడూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న కళాశాలలో కొనసాగింపు, డిగ్రీ విద్యాభ్యాసం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఉమ్మడి కడప జిల్లా కేంద్రం లో కొనసాగింది 2011 సంవత్సరములు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆనాటి నుండి ఎన్నో పేద కుటుంబాలకు దాతల ద్వారా నేరుగా దాతల చేతుల మీదుగా సహాయాన్ని అందింపజేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులు గా చూడాలన్న వారి సంకల్పబలం దైవ సంకల్పం తోడై ఎంతోమంది పేద విద్యార్థులను నవోదయ సెంట్రల్ విద్యా కేంద్రాలలోనూ, ఏ.పీ గురుకుల , విద్యాలయాలలోనూ, ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ విద్యాలయాలలోనూ, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్యాలయాలలోనూ ఎంతోమంది పేద కుటుంబాల తల్లిదండ్రులకు ఒప్పించి వారి ద్వారా విద్యాలయాలలో చేర్పించి విద్యకు అవసరమయ్యే ఖర్చులను దాతల ద్వారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సహాయం అందజేస్తూ, ఎంతోమంది పేద కుటుంబాలలోని విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన పాణ్యం సుబ్రమణ్యం ఉత్సవాలు దృఢ సంకల్పం కు దైవసంకల్పంతోడై నేడు ఎంతోమంది ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలలో కొనసాగుతున్నారు స్వామి సేవా కార్యక్రమాలకు దృఢ సంకల్పంతో గొప్ప దైవ సంకల్పం తోడై జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ప్రారంభించి ఎంతోమంది పేదల ఆకలి తీరుస్తూ నేటి సమాజానికి గొప్ప ఆదర్శవంతులగా కొనసాగుతున్నారు విదేశాల వారు సైతం సుబ్రమణ్య స్వామి సేవలను ప్రశంసిస్తున్నారు ఎంతోమంది దాతలు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి దీవెనలు పొందుటకు జీవనజ్యోతి ఆనంద నిలయం నందు అన్ని ప్రాంతాల వారు చిన్నారుల పుట్టినరోజు వేడుకలు జరిపిస్తూ అన్నదానం జరిపిస్తూ, పెద్దల పెళ్లి రోజు వేడుకలు సందర్భంగా అన్నదానం జరిపిస్తూ, మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానాలు జరిపిస్తూ సుబ్రహ్మణ్యం స్వామి దీవెనలు అందుకుంటున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు అన్నదానం జరిపిస్తున్న వారందరికీ ఎన్నో రకాల అద్భుతాలు అనగా వ్యాపారాలు అభివృద్ధి చెందటం, సంతానం లేని వారికి సంతానం కలగడం, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రాప్తించడం అనారోగ్యంతో బాధపడే వారికి అనారోగ్యము నుండి కోలుకుని ఆరోగ్యవంతులుగా జీవించుటకు సుబ్రహ్మణ్యం స్వామి దృఢ సంకల్పం కు దైవ సంకల్పం తోడై ఎంతోమందిని అనారోగ్యం నుండి ఆరోగ్యవంతులుగా సమాజంలో ఆ ప్రాంతాలలో కనిపిస్తూ ఆరోగ్యం కోరుకున్నందుకు మరో మారు ప్రతి సంవత్సరంలో ఒక రోజు అన్నదానం జరిపిస్తున్నారు అన్ని ప్రాంతాల వారు తెలుసుకొనవలసిన ముఖ్య విషయం ఏమనగా డబ్బు కులం మతం ప్రాంతం వర్గం రాజకీయం బేదం లేకుండా ఉచితంగా సేవలు అందిస్తున్న పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వారి సేవలను విదేశాలలోసైతం ఎంతోమంది ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు దృఢ సంకల్పంతో దైవ సంకల్పం తోడై గొప్ప సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న పాణ్యం సుబ్రమణ్యం స్వామి దీవెనల కొరకు ఎంతోమంది చరవాణి ద్వారా అనుమతిని కోరుచున్నారు.

# అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ ఆశ్రమంలో దశ అమృత నీర్గుండి కాషాయం పంపిణీ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి. 3)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన దశ అమృత నిర్గుండి కషాయం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ కేంద్రంలో దశామృత నిర్గుండి కషాయం ఉచిత పంపిణీ చేస్తున్న వైద్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కరోన మందు కనిపెట్టిన ఆయుర్వేద పారంపర్య వైద్యుడు ఆనందయ్య లాంటివారు పట్టణ కేంద్రంలో ఆయుర్వేద వైద్య సేవలు అందించడానికి ముందుకు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు.ఆయుర్వేద వైద్యంతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం సిద్ధించడం కోసం ప్రతి ఆదివారం ఉచితంగా పంపిణీ చేసే దశామృత నిర్గుండి కషాయం తయారుచేసిన సింహాచలం లక్ష్మణస్వామిని అభినందించారు.రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సేవలు అందించాలని అగస్త్య ట్రెడిషనల్ క్యూ కేంద్రం వ్యవస్థాపకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్,ఆయుర్వేద విశ్రాంత ఆచార్యులు డాక్టర్ పంతులు రఘుపతి,ట్రెడిషనల్ క్యూర్ వ్యవస్థాపకుడు నల్లబోతు



వెంకటేశ్వర్లు,బిసి సెల్ అధ్యక్షుడు గాజుల వీరేందర్ యాదవ్,మొయినార్టీ సీనియర్ నాయకులు కయుమ్ తదితరులు పాల్గొన్నారు.


# దృఢ సంకల్పం తోడు దైవ సంకల్పం


## స్వామి రూపంలో దైవం అందిస్తున్న అన్న ప్రసాదం



కాశీ నగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ జనవరి 04

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె సమీపంలోని పెద్దఓరంపాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లె 02 సమీపంలో అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు జన్మించారు పాణ్యం సుబ్రమణ్యం స్వామి వారి దృఢ సంకల్పం కు దైవ సంకల్పం తోడై అన్నదాతగా కొనసాగుతున్నారు సుబ్రహ్మణ్యం స్వామి వారి జన్మస్థలం అప్పారావు సర్కిల్ కాసీనగరం ప్రాథమిక విద్యార్థి దశ నుంచి పక్కవారికి సహాయం అందించాలి అన్న ఆలోచనలతో కొనసాగుతూ ప్రాథమిక విద్యార్థి దశ నుండి తోటి విద్యార్థులకు సహాయం అందిస్తూ తన విద్యా అభ్యాసం ప్రాథమిక విద్య ఒకటి రెండు తరగతులు పాపిరెడ్డి పల్లె మెయిన్ పాఠశాలలోనూ మూడు నాలుగు ఐదు తరగతులు ప్రభుత్వ మండల కేంద్రంలో విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణములో కొనసాగించారు ఆరు ఏడు తరగతులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓబులువారిపల్లి మండల ప్రధాన స్కూలులో కొనసాగింది 8 ,9 తరగతులు జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ముక్కా వారి పల్లె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగింది, పదవ తరగతి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన కేంద్రంలో కొనసాగింది కళాశాల విద్య అభ్యాసం ప్రభుత్వ జూనియర్ కళాశాల రైల్వే కోడూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న కళాశాలలో కొనసాగింపు, డిగ్రీ విద్యాభ్యాసం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఉమ్మడి కడప జిల్లా కేంద్రం లో కొనసాగింది 2011 సంవత్సరములు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు ఆనాటి నుండి ఎన్నో పేద కుటుంబాలకు దాతల ద్వారా నేరుగా దాతల చేతుల మీదుగా సహాయాన్ని అందింపజేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులు గా చూడాలన్న వారి సంకల్పబలం దైవ సంకల్పం తోడై ఎంతోమంది పేద విద్యార్థులను నవోదయ సెంట్రల్ విద్యా కేంద్రాలలోనూ, ఏ.పీ గురుకుల , విద్యాలయాలలోనూ, ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ విద్యాలయాలలోనూ, మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల విద్యాలయాలలోనూ ఎంతోమంది పేద కుటుంబాల తల్లిదండ్రులకు ఒప్పించి వారి ద్వారా విద్యాలయాలలో చేర్పించి విద్యకు అవసరమయ్యే ఖర్చులను దాతల ద్వారా స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సహాయం అందజేస్తూ, ఎంతోమంది పేద కుటుంబాలలోని విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన పాణ్యం సుబ్రమణ్యం ఉత్సవాలు దృఢ సంకల్పం కు దైవసంకల్పంతోడై నేడు ఎంతోమంది ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలలో కొనసాగుతున్నారు స్వామి సేవా కార్యక్రమాలకు దృఢ సంకల్పంతో గొప్ప దైవ సంకల్పం తోడై జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ప్రారంభించి ఎంతోమంది పేదల ఆకలి తీరుస్తూ నేటి సమాజానికి గొప్ప ఆదర్శవంతులగా కొనసాగుతున్నారు విదేశాల వారు సైతం సుబ్రమణ్య స్వామి సేవలను ప్రశంసిస్తున్నారు ఎంతోమంది దాతలు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి దీవెనలు పొందుటకు జీవనజ్యోతి ఆనంద నిలయం నందు అన్ని ప్రాంతాల వారు చిన్నారుల పుట్టినరోజు వేడుకలు జరిపిస్తూ అన్నదానం జరిపిస్తూ, పెద్దల పెళ్లి రోజు వేడుకలు సందర్భంగా అన్నదానం జరిపిస్తూ, మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానాలు జరిపిస్తూ సుబ్రహ్మణ్యం స్వామి దీవెనలు అందుకుంటున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయము నందు అన్నదానం జరిపిస్తున్న వారందరికీ ఎన్నో రకాల అద్భుతాలు అనగా వ్యాపారాలు అభివృద్ధి చెందటం, సంతానం లేని వారికి సంతానం కలగడం, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రాప్తించడం అనారోగ్యంతో బాధపడే వారికి అనారోగ్యము నుండి కోలుకుని ఆరోగ్యవంతులుగా జీవించుటకు సుబ్రహ్మణ్యం స్వామి దృఢ సంకల్పం కు దైవ సంకల్పం తోడై ఎంతోమందిని అనారోగ్యం నుండి ఆరోగ్యవంతులుగా సమాజంలో ఆ ప్రాంతాలలో కనిపిస్తూ ఆరోగ్యం కోరుకున్నందుకు మరో మారు ప్రతి సంవత్సరంలో ఒక రోజు అన్నదానం జరిపిస్తున్నారు అన్ని ప్రాంతాల వారు తెలుసుకొనవలసిన ముఖ్య విషయం ఏమనగా డబ్బు కులం మతం ప్రాంతం వర్గం రాజకీయం బేదం లేకుండా ఉచితంగా సేవలు అందిస్తున్న పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వారి సేవలను విదేశాలలోసైతం ఎంతోమంది ప్రశంసల వర్షం కురిపిస్తున్నారుదృఢ సంకల్పంతో దైవ సంకల్పం తోడై గొప్ప సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న పాణ్యం సుబ్రమణ్యం స్వామి దీవెనల కొరకు ఎంతోమంది చరవాణి ద్వారా అనుమతిని కోరుచున్నారు.


## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు






జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జనవరి 4 మెదక్ జిల్లా:

మెదక్ నుండి నార్సింగ్ కు మద్యం సీసాలని తీసుకొని వెళుతున్న బొలెరో ఆటో చిన్న శంకరంపేట మండలం కోర్విపల్లి శివారు వద్దకు రాగానే అదుపుతప్పి బోర్లా పడింది. దాని అనుసరిస్తూ వస్తున్న మరో ఆటో ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి బోర్లా పడిన బొలెరో వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థానిలికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## ఐ ఎన్ టి యు సి నాయకుడిని పరామర్శ

జనసముద్రం న్యూస్ జనవరి 5 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రవికుమార్ ఏఐటీయూసీ నాయకుడిని పరామర్శ సివిల్ సప్లై హమాలి యూనియన్ హుజూర్నగర్ గోదాం అధ్యక్షులుగా సుధీరగ కాలం పనిచేసినటువంటి కొత్తపల్లి లక్ష్మయ్య గారు ఈ మధ్యకాలంలో (పెరాలసిస్)అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మయ్య ను వారి ఇంటి వద్ద పరామర్శించి వారి ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ గోదాం హమాలి యూనియన్ నాయకులు జక్కులమల్లయ్య బానోతుసైదులు వారు సంపూర్ణ ఆరోగ్యంలుగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం05,జనవరి,2025

# రైతాంగ సమస్యలు పరిష్కారానికై జనవరి 9న డిమాండ్స్ జయప్రదం చేయండి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 4



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో దేశంలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని జనవరి 1న జిల్లా కేంద్రంలో డిమాండ్స్ డే ను జరపాలని ఆల్ ఇండియా యునైటెడ్ కిసాన్ సభ (ఏఐయుకేఎస్) ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ పిలుపులో భాగంగా బయ్యారం మండల కేంద్రంలోని సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం ముందు గోడ పత్రికల ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం దేశించి ఆలిండియా యునైటెడ్ కిసాన్ సభ (ఏఐయుకేఎస్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పైండ్ల యాకయ్య మాట్లాడు దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సాగు భూములకు రైతు భరోసా ఒక్కసారి ఇవ్వాలని అలానే రైతు రుణమాఫీ సమగ్రంగా అమలు చేయాలని ఎం ఎస్ పి చట్టబద్ధం చేయాలని సమగ్ర ఖర్చుల మీద 50% అదనంగా కలిపి ఎం ఎస్ పీ ని నిర్ణయించాలి అలానే ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పనిచేస్తున్న కూలీలకు 200 రోజుల పరిధిలో కల్పించాలి రోజు కూలి 600 రూపాయల వేతనం ఇవ్వాలి
వ్యవసాయ కూలీలు చిన్న సన్న కారు మధ్య తరహా రైతుల రుణాలు మాఫీ చేయాలి సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం అమలు చేయాలి అటవీ హక్కుల చట్టం 2006 సమగ్రంగా అమలు చేయాలి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి భూమిలేని వారికి భూమి ఇవ్వాలి పేదలకు ఆహారం ఇండ్లు లేనివారికి ఇండ్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు
అలానే ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ రైతాంగం తమ పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని దేశ రాజధాని నడిబొడ్డులో వీరోచిత పోరాటాలు చేసి మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలను మోడీ మెడలు వంచి ఆ చట్టాలను వెనక్కు తీసుకునే విధంగా పోరాడిన రైతన్నలు మరోసారి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు మోడీ పాలనలో కార్పొరేట్ ధనిక వర్గాలకు అనుకూల విధానాలను మార్చేందుకు దేశవ్యాప్త మిలిటరీ పోరాటానికి రైతాంగం ఏకం కావాలని శ్రమిస్తున్న ప్రజానీకం మరియు పోరాడుతున్న రైతులు ఐక్యతకు భంగం కలిగిస్తున్న సంఘ పరిహార ఆర్ఎస్ఎస్ యొక్క ప్రత్యమ్యాలను చైతన్యంతో ఓడించుటకు ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య హమాలీ ముఠామేస్త్రి గుర్రం పూర్ణ చంద్రయ్య కృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 4



మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం,మాచర్ల గ్రామంలో ఎనర్జీఎస్ నిధులతో మంజూరైన సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు కూడా ఇక్కడున్నటువంటి మీ అన్నను తమ్ముడూ బాబాయ్ను తాతను గెలిపించుకునే బాధ్యత మీది ఆయన గెలిపించుకుంటే నా పక్కన కూర్చుంటారు అని అన్నారు.
ఈసారి నన్ను భారీ మెజార్టీ గెలిపించినట్టుగానే ఇక్కడ మీ స్థానిక సంస్థల ఎన్నికలు మీ ఎంపీటీసీలు మీ సర్పంచ్లు గెలిపించవలసిందని అన్నారు.
పార్టీలకు అతీతంగా గ్రామ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు, ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు,
నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలోకాంట్రాక్టర్లునాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు,
గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు.
ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# హైందవ శంఖారావం బస్సును ప్రారంభించిన స్థానిక సర్పంచ్ అహల్య, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సహ సంస్కృతి ప్రాముఖ్ తుమ్మల హరినాథ్




లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి :4
లక్కిరెడ్డిపల్లినుంచి హైందవ శంఖారావానికి బయలుదేరిన భజన బృందాలు. సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సహ సంస్కృతి ప్రముఖ్ తుమ్మల హరినాథ్ లక్కిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అహల్య , సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ ఆవుల ఆదినారాయణ లక్కిరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ చంద్ర యుడు ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీకృష్ణ ఆలయం నుండి విజయవాడలో జరిగే హైందవ శంఖారావానికి బస్సు బయలుదేరినది.
ఆదివారంఉదయంవిజయవాడ గన్నవరం విమానాశ్రయం దగ్గర లోని కేసరపల్లి లైలా గ్రీన్ మేడాస్ వద్ద ఉన్న నిర్వహించే సభకు చేరుకుంటారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారుడు తుమ్మల హరినాథ్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలను హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని,దేవాలయాలలో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్న అన్యమతుస్తులను తొలగించాలని, రాష్ట్రం లో తిరుమల తిరుపతి దేవస్థానములు, దేవాదాయ ధర్మాదాయ శాఖ సౌజన్యం లో ప్రధాన దేవాలయాలలో భజనలు చేయుటకు అనుమతించాలన్న ముఖ్యమైన తదితర డిమాండ్లను తీర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల దృష్టికి ఈ విషయాలను చేరవేయడం కోసం లక్షలాదిమందితో హైందవ శంఖారావం బహిరంగ సభ ద్వారా తెలియచేయడం జరుగుతుందన్నారు.

# అగ్ని ప్రమాదం జరిగిన కుటుంబాలను పరామర్శించి తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యేమద్దిపాటి

(జనసముద్రం న్యూస్ గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) దేవరపల్లి, జనవరి 4:



దేవరపల్లి మండలం కృష్ణం పాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి మూడు కుటుంబాలు గృహాలు పూర్తిగా కోల్పోయి శోకసంద్రం లో ఉండగా సమాచారం అందుకున్న గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని
గృహాలు కోల్పోయిన వారికి నిత్యవసర సరుకులు మరియుతక్షణ ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారు నివాసం ఉంటున్న అదే స్థలంలోనే వారం రోజుల్లో తిరిగి తాత్కాలిక గృహాలను ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హామీ ఇచ్చారు.
ఈకార్యక్రమంలో దేవరపల్లిమండల ఎన్డీఏ కూటమినేతలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ తగ్గించినందుకు మీ బాపు కేసీఆర్ మీద పోరాటం చెయ్ కవిత

- ఫామ్ హౌస్ ముందు దీక్ష చేపట్టు..
- బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ఏంది..?
- బీఆర్ఎస్ లో కాంపిటీషన్ తట్టుకునేందుకే బీసీలపై కపట ప్రేమ కడుపులో కోపం పెట్టుకొని బీసీలను ముభ్యపెట్టడమేంటి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

(కరీంనగర్
జనసముద్రం న్యూస్ ప్రతినిధి //జనవరి 4)



నాడు అధికారంలో ఉండగా ఎవరికి చెప్పా పెట్టకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీసీలకు అన్యాయం చేసినందుకు కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేయాలని సూచించారు.
శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ లో వారి కుటుంబం మధ్య ఉన్న కాంపిటీషన్ ను తట్టుకునేందుకే ఎమ్మెల్సీ కవిత బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ప్రారంభించిందని మండిపడ్డారు. కడుపులో బీసీలపై కోపం పెట్టుకొని బయటకు పోరాటం చేస్తున్నానని ప్రగల్బాలు పలుకు తున్నదని ఆరోపించారు. బీసీలపై ప్రేమ ఉంటే గత పది ఏళ్ల కాలంలో వారి రిజర్వేషన్42% పెంచాలని ఎందుకు ప్రశ్నించలేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం కోల్పోవడంతో మరో మాట మాట్లాడడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు.
10 ఏండ్ల కాలంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో సరైన న్యాయం చేయలేదని, అన్ని ఎన్నికల్లోనూ వారిని మోసం చేశారని మండిపడ్డారు. బీసీలకు సరిగా టికెట్లు కేటాయించేందుకు నాడు కవితఎందుకుకృషిచేయలేకపోయిందనిప్రశ్నించారు. బీసీలను అన్ని రంగాల్లో అనగదొక్కింది బీఆర్ఎస్ పార్టీయేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విషయం చిమ్మడం సరైంది కాదని హితవు పలికారు.

# ఫిబ్రవరి 7 న వెయ్యి గొంతులు- లక్ష డప్పులు ప్రపంచం చూడబోతుంది: సునీల్ మాదిగ

- ప్రతి ఒక్కరూ డప్పు కొనాలి
- ప్రతి ఇంటిలో డప్పు ఉండాలి
- వెయ్యి గొంతులు -లక్ష డప్పుల



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 05, ఖమ్మం జిల్లా రథయాత్రను విజయవంతం చేయండి మధిర స్థానిక కార్యాలయం కేంద్రంగా జరిగిన యం ఆర్ పి ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మధిర మండలం అధ్యక్షులు మేకల రాజా మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న యం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ..
ఫిబ్రవరి 7 న వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన ప్రపంచం చూడబోతుందని సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7 న ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా వెయ్యి గొంతులు లక్ష డబ్బులతో మాదిగ మాదిగ ఉపకులాల మహా ప్రదర్శన జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం న్యాయమైన ఉద్యమం అని మొదటి నుంచి అన్ని వర్గాల అన్ని సంఘాల అన్ని రాజకీయ పార్టీల మద్దతు కలిగిన ఏకైక ఉద్యమం ఎమ్మార్పీ ఉద్యమం అని
ఈ మహా ప్రదర్శనకు అన్ని వర్గాల కవులు కళాకారులు మాదిగ కళాకారులు డప్పు కళాకారులు తరలివస్తున్నారని ప్రతి మాదిగ ప్రతి ఉద్యమ మద్దతుదారులందరూ ప్రతి ఒక్కరు డప్పు కొనాలి ప్రతి ఇంట్లో డప్పు ఉండాలి అని పిలుపునిచ్చారు ఈ సభ విజయవంతముకై ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రారంభమయ్యే వెయ్యి గొంతులు లక్ష డప్పుల రథయాత్రను మరియు ఖమ్మం జిల్లా మందకృష్ణ మాదిగ గారి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో MRPS జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ MSP నియోజకవర్గ నాయకులు తెల్లూరి రాజా రత్నం మాదిగ MSP జిల్లా నాయకులు గట్టి గుండె కిషోర్ మాదిగ MRPS నాయకులు కుక్కల బాబు మాదిగ MRPS నాయకులు చితిరాల జోసెఫ్ మాదిగ గట్టి గుండె వెంకట్ మాదిగ కోట జోసెఫ్ మాదిగ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# భద్రాచలం అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్గా ఎన్నికైన డాక్టర్ సుదర్శన్ రావు.

జనసముద్రంజనవరి4 బ్యూరో చీఫ్
టెంపుల్ టౌన్ భద్రాచలం.





భద్రాచలం సందర్శించే భక్తులు వివిధ వాహనాలలో గోదావరి బ్రిడ్జి దాటిన వెంటనే దివ్య క్షేత్రం భద్రాచలంలో ప్రవేశిస్తారు.
గోదావరి వంతెన దాటిన వెంటనే భద్రాచలం దివ్య క్షేత్ర ఆరంభానికిప్రవేశ సింహద్వారాలుగా ఒక ప్రక్క అభయాంజనేయ స్వామి ఆలయం మరో ప్రక్క అయ్యప్పస్వామివారి ఆలయం స్వాగత తోరణాలుగా భక్తులకు దర్శనమిస్తాయి.
ఈ విధంగా సుప్రసిద్ధమైన అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు శనివారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.
చీఫ్ గెస్ట్ గా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.
చైర్మన్ గా స్థానిక ప్రముఖ డాక్టర్ శ్రీ సుదర్శన్ రావు బాధ్యతలు చేపట్టారు.
ధర్మకర్తలుగా శ్రీ పరిసే. రాఘవరావు, బచ్చు. సాగర్, చేగొంటి. శ్రీనివాస్, చుక్క. సతీష్ కుమార్, సుధాకర్, వెంకటరమణ, ప్రమాణ స్వీకారం చేశారు.స్వతహాగా ఆంజనేయ స్వామి వారి పరమ భక్తుడైన డాక్టర్ సుదర్శన్ రావు ఆధ్వర్యంలో దేవాలయం అభివృద్ధి చెందుతుందని భక్తులు, స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు. నూతనంగా ఏర్పాటైన ధర్మకర్తలకు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# నిజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నం కొమరం భీమ్: ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

## నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా పోరాటం చేసిన గొప్ప యోధుడు కొమరం భీమ్ అని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 4



నేడు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఎమ్మెల్యేడా.భూక్యామురళీనాయక్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు.
నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని.. జల్ జంగల్ జమీన్(భూమి,అడవి, నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు.
కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు.బ్రిటిష్చట్టాలకువ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్లు, తిరుగుబాటు చేశారన్నారు. ఆదివాసీల క్షేమంకోసంచివరివరకు పోరాడని గొప్ప యోధుడని ప్రశంసించారు.
తమ అస్తిత్వం కోసం ఆదివాసీలు నేటికీ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నారన్నారు.
అయినప్పటికీ ఆదివాసీ భూరక్షణ చట్టం 1/70 అమలు చేయడం లేదని వాపోయారు.
ఆదిలాబాద్లోనివసిస్తున్నగోండుతెగకు సంబంధించిన ప్రధాన్, తోటి, మన్నె, కోయ తెగలే కాకుండా నాయక్ పోడ్, ఆంధ్ ఇతర ఆదివాసీ తెగలు ప్రస్తుతం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.
బాబేఝురిలోద్దుల్లోపన్నెండుగూడేలపై రాజ్యాధికారం కోసంతుడుం మోగించిన కొమురం భీం వారసత్వం నేటికీదండకారణ్యంలో కొనసాగుతున్నదని అన్నారు.
కాబట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సలిపిన గార్లగడ్డపై కొమరం భీమ్ స్ఫూర్తిదాయక ఉద్యమ పోరాటాలకు చిహ్నం కొమరం భీమ్ విగ్రహం ఆవిష్కరణ అని ఆమె అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, వివిధ కులసంఘాలు,అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు ప్రత్యేక చట్టాలు వాటిపై శిక్షణా కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 4






మహబూబాబాద్ జిల్లాలో ప్రత్యేకంగా ఎన్నుకోబడిన పారాలీగల్ వాలంటీర్లు మరియు జిల్లా కోర్టులో ఉన్న ప్యానల్ అడ్వకేట్స్ కు మరియు బాలరక్షాభవన్ కు చెందిన బాలల సంక్షేమ కమిటీ మెంబెర్స్ మరియు చిల్డ్రన్ హోమ్ నిర్వాహకుల చేత వీరికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల మనస్తత్వం, వారి ఎదుగుదలలో ఎదుర్కొనేటువంటి ఇబ్బందులు తదనంతరం తప్పుదోవ పట్టడం ఆపై క్రిమినల్ కేసులలో నేరస్తులుగా మిగిలిపోవడం, జువెనైల్ హోమ్స్ లలో చేరడం, చదువు కొనసాగింపు మొదలైనటువంటి కార్యక్రమాల మీద పిల్లల్ని ఏ విధంగా ఆదుకోవాలి వారికి ఎలాంటి రక్షణా కార్యక్రమాలు ఇప్పించాలనే దానిమీద అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేష్ గారితో పాటు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, ఆ రిసోర్స్ పర్సన్స్ గా జిల్లా కోర్టుకు చెందిన అడ్వకేట్ చెన్న మల్లారెడ్డి, బాలుర చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ సునీల్, సిడబ్ల్యుసి ఛైర్పర్సన్ నాగవాణి, సిడబ్ల్యుసి మెంబెర్ డాక్టర్ అశోక్, దాసరి నాగేశ్వరరావు మొదలైన వారు పాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

- లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి
- విధివిధానాలు ప్రకటించాలి
- ఎవరెవరికి ఎలా ఇస్తారనే దానిపై స్పష్టతివ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్





యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.04,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి:

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని,అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని శనివారం రోజున స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ,బి.ఎస్.పి మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్టు రామచంద్రయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏశాల అశోక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు అబ్బగాని వెంకటేష్,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ,ఐలు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వారు పిలుపునిచ్చారు.భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు,పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

లబ్ధిదారులను కుదించేందుకు కుట్ర జరుగుతుందన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు.గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు.జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను,కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కొత్తగా జాబ్ కార్డులిచ్చి పనిదినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆన్లైన్ పేరుతో 12 వేల రూపాయల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు.ఇలాంటి విధానాలు ప్రభుత్వం విరమించుకొని గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని,ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని,ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే వారికికూడా 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.12 వేల రూపాయల సాధన కోసం రానున్న కాలంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీసుకోవు పోరాటాల్లో అందరం ముందు ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దాసరి లక్ష్మయ్య,వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల కార్యదర్శి బొల్లెపల్లి కిషన్,నాయకులు కళ్లెం లక్ష్మీ నరసయ్య,పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొనకల్ సర్పంచ్ బరిలో యువరక్తం

## బిసి సర్పంచ్ అభ్యర్థిగా మర్రిపల్లి శేఖర్



ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 4
జనసముద్రం న్యూస్

జన్నారం మండలంలోని ముఖ్య పట్టణ కేంద్రమైన పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికలు రాకముందే రసవత్తరం మొదలైంది పొనకల్ పట్టణ కేంద్రంలో యువత స్థానిక సర్పంచ్ ఎన్నికల బరిలో ముందుకు వస్తున్నారు ఈ సందర్భంగా పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన మర్రిపల్లి శేఖర్ సర్పంచి అభ్యర్థిగా నిలబడడాన్ని పొనకల్ గ్రామ ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మర్రిపల్లి శేఖర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పట్టణ యువత సహకారం అందిస్తే రాబోయే స్థానిక సర్పంచి ఎన్నికల బరిలో నిలబడతానని వారు అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు,బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మృతి.

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జనవరి4:

తెలంగాణ ఉద్యమకారుడు చిగురుమామిడి మండల ప్రధాన కార్యదర్శి బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మంకు శ్రీనివాస్ రెడ్డి మరణించగా వారికి పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ శాసన సభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధికోసం కృషి చేసిన మంకు శ్రీనివాసరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని అన్నారు,ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు వారి వెంట ఉన్నారు



# ఏ ఐ ఎన్ టి యు నాలుగో రోజు నిరాహారదీక్ష సమ్మె




జనసముద్రం న్యూస్ జనవరి4:

సివిల్ సప్లై హమాలీ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్.

గత నాలుగు రోజుల నుండి సివిల్ సప్లై హమాలీ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలు కొనసాగుతా ఉన్నాయి. హుజూర్నగర్ సివిల్ సప్లై హమాలీ లు చేస్తున్న సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి సంఘీభావం మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాలసిన మాట్లాడుతూ వారి న్యాయమైన కోరికలను తక్షణమే తీర్చాలని, గత సంవత్సరం జరిగిన వడంబడిక ప్రకారం ఆనాడు ఎలుబడిన జీవోని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజా పంపిణీ వ్యవస్థ రాష్ట్రంలో నాలుగు రోజులుగా ఎలాంటి పంపిణీ చేయకపోవడంతో నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు, తమ ఆరోగ్యం బాగో లేకుంటే ఆరోగ్యం బాగు చేసుకోవడం కొరకు ఈఎస్ఐ కార్డు కావాలని కోరటం సామాన్యమైన కోరిక అని వారన్నారు. న్యాయమైన కోరికలను సివిల్సప్లై మంత్రివర్యులు జోక్యం చేసుకొని సమస్యల పరిష్కరించి ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలAITUC జిల్లా అధ్యక్షులు జడశ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బానోత్ సైదులు,, జక్కుల మల్లయ్య,పానుగోతు గోపి, బానోత్ బిక్షం, బెల్లంకొండ రామ్మూర్తి చక్రాల వెంకటేశ్వర్లు,గొల్ల గోపు వీరేశం, ములకపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాసంతోనే జ్ఞాన సమాజాన్ని నిర్మించుకోవాలి

జనసముద్రం న్యూస్ జనవరి4:

సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని పరకాల పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో స్వేరోధర్మం ప్రకారం పచ్చ నూరి మమత–సురేష్ గార్ల ద్వితీయ పుత్రిక శ్రేష్ట మరియు ఇమ్మడి చందన–భరత్ గార్ల ప్రధమ పుత్రిక ఆరాధ్య లకు స్వేరో ఫౌండర్ చైర్మన్, రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ మరియు మాజీ గురుకులాల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరం ద్వారానే జ్ఞాన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు. అందుకే స్వేరోధర్మ ప్రకారం సమాజంలో కొత్త సాంస్కృతికి నాంది పలికేందుకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అక్షరాభ్యాసం చేయడం ఆమెకు నిజమైన నివాళులు అర్పించడం అని తెలిపారు. ఆమె ఆశయ సాధనకై కృషి చేసేందుకు భవిష్యత్తులో మేధావులుగా ఎదగాలని దీవించారు.




ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు ఎర్ర రాజు, గడప రాజు, శ్రీనివాస్, శిరీష–ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.4)

జనసముద్రం న్యూస్ అడ్డగూడూర్ మండల కేంద్రంలో మీడియాసమావేశంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యం.డి.షానూర్ బాబా హాజరై మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని,జర్నలిస్టులకు నివాసయోగ్యకరమైన ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ గృహ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,వృత్తిపరంగా అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని,జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని,జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని,జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 15వేలు అందించాలని తక్షణమే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్డగుడూరు మండల అధ్యక్షులు చింత సుధాకర్,మండల కార్యదర్శి కట్కూరి వేణు,గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.


# రైల్వే వంతెన శిథిలాలను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.4)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే వంతెన శిథిలాలను పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ వంతన నిర్మాణంలో భాగంగా కూల్చేసిన శిథిలాలను తొలగించి వాహనాల రాకపోకలకు రోడ్డు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా మార్కింగ్ చేసిన వరకు పూర్తిగా ఇండ్లు తొలగింపచేసి పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేపించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచిస్తూ అదేవిధంగా ఎవరు అయిన పున నిర్మాణం చేసుకునే వారు ప్రభుత్వం మార్కింగ్ చేసిన 50 ఫీట్స్ వరకు వదిలేసి నిర్మాణం చేసుకోవాలని లేని యెడల ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏఈ రంజిత్,ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురంభీం ,స్వామి వివేకానంద విగ్రహాలు ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 4

మహబూబాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో కొమురంభీం విగ్రహాన్ని,స్వామి వివేకానంద విగ్రహాన్నీ స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ తో కలిసి ఆవిష్కరించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సీపీఐ, సీపీఎం వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డీసీఎంలో చెలరేగిన మంటలు



జనసముద్రం న్యూస్ శంకరంపేట మండలం జనవరి 4 మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండలంలోని ఖాజాపూర్ తాండ సమీపంలో ఉన్న స్టీల్ పరిశ్రమ వద్ద డీసీఎంలో మంటలు చెలరేగాయి. పరిశ్రమలు ముడి సరుకుగా వినియోగించే ఇనుప సామాగ్రిలో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డీసీఎం డ్రైవర్ 100 కు డయల్ చేసి వివరించగ వెంటనే రామాయంపేట అగ్గిమాపక శాఖ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పేశారు. దీంతో ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఎంఈవో పరామర్శ



జనసముద్రం న్యూస్ జనవరి 4
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా:

చిన్న శంకరంపేట మండల విద్యాధికారి కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న దామోదర్ ఇటీవల బైక్ పై నుండి కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న ఎంఈవో పుష్ప వేణి దామోదర్ ను పరామర్శించడంతోపాటు అతని తల్లి యశోద ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని తెలుసుకొని ఆర్థిక సహాయం అందించారు

# పారిశుద్యానికి ప్రతి ఒక్కరు తోడ్పడాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి

జిల్లా:–పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులై గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.పారిశుద్ధ్యం పనులపై కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోనిప్రతిగ్రామంలోపారిశుద్ధ్యంపనులుపూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. రోడ్లకు ఇరువైపుల గల పిచ్చి మొక్కలు లేకుండా చూడాలన్నారు.ప్రతి ఇంటి నుండి తడి చెత్త,పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు.

# ప్రీమియర్ ఎక్సప్లోజివ్ కంపెనీలో పేలిన రియాక్టర్.. ఒకరి మృతి




యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.04)

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్సప్లోజివ్ రియాక్టర్ పేలింది.భారీ శబ్దం రావడంతో కార్మికులు బయటికి పరుగులు తీశారు.కంపెనీ యాజమాన్యం ఎమర్జెన్సీ సైరన్ మోగించి అలెర్ట్ ప్రకటించింది.ఈ ఘటనలో జనగామ జిల్లాకి చెందిన వ్యక్తి మృతి చెందారు.మరొక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు.జనగాం జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య మృతిచెందగా, యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ కు గాయాలయ్యాయి.ప్రకాష్ కు భువనగిరి ఏరియా హాస్పిటల్ లో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్య నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు.ఇదే విషయానికి సంబంధించి కంపెనీ యాజమాన్యం వివరణ కంపెనీలో జరిగిన పేలుడు ఘటన ఏఆర్డీసీ నంబర్ 3వ బ్లాక్ 9:40– 9:45 గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు యాజమాన్యంతెలిపింది.ప్రమాదసమయంలో ఆ బ్లాక్లో నలుగురే ఉన్నారన్నారు.వారికి తీవ్ర గాయాలు కాగా,సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ఒకరు మరణించగా,మరొకరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు.రియాక్టర్ పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.కంపెనీలో పని చేస్తున్న వివిధ విభాగాలకు చెందిన మొత్తం 43 మంది కార్మికులు భువనగిరిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు.వైద్యులు వారికి చికిత్స అందిస్తున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం05,జనవరి,2025

# యూనిటీ పీజీ కళాశాలలో వర్క్ షాప్



యాదాద్రి భువనగిరి జిల్లా
జనవరి. 04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంటర్షిప్ల మరియు ప్రాజెక్టులు తయారు చేసే పద్ధతి మీద వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు ప్రిన్సిపల్ ఆఫ్ యూనివర్సిటీ కాలేజెస్ ఆఫ్ మేనేజ్మెంట్ మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులకు తమ ప్రాజెక్టు తయారీకి మరియు ఇంటర్షిప్ల ఎలా చేయాలో అందులో ఉండేటువంటిసమస్యలుపరిష్కారాలు విలువైన సూచనలు విద్యార్థులకు అర్థవంతంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి,డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి,ఎంబీఏ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత,ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.శ్రీనివాస్ మరియు కళాశాల ఏఓ పి.సునీత,కళాశాల హెచ్వోడి జి.సురేష్ మరియు అధ్యాపక బృందం వీ.రాధ,వీ.లతా,సంపత్,భరత్ ,నాగరాణి,యమున,నరేందర్,ఉమా,క్రాంతి కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తులతో ప్రమాదకరంగా మారుతున్న ఇంధన్ పల్లి జాతీయ రహదారి

ఖానాపూర్ నియోజకవర్గం జనవరి 4
జనసముద్రం న్యూస్

జన్నారం మండలంలోని ఇందన్ పల్లి జాతీయ రహదారి గుండావేసుకున్న చిన్నచిన్న గుడారాలతో వ్యాపారస్తులతో ప్రయాణికులకు ప్రజలకు తీవ్ర ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ప్రయాణికులు వాహనదారులు పేర్కొంటున్నారు ఇంధన్ పెల్లి బస్టాండున ఆగిన బస్సు వద్దకు గుంపులు గుంపులుగా పెల్లి రహదారి మీదనే ఉండి అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు, వెళ్తున్నటువంటి వాహనదారులకు అనుకొని ప్రమాదాలు జరిగే సంఘటనలు జరిగేలా ప్రవర్తిస్తున్నారు చిరు వ్యాపారస్తులు వారు ఉన్నచోటే అమ్ముకోవాలని గ్రామ అధికారులు సూచించాలని వాహనాదారులు గ్రామ



ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుక



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 4

మహబూబబాద్ పట్టణ పరిధిలో మంద కొమురమ్మ నగర్ కాలనిలో లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన ఘనంగా జరిగింది, ముఖ్య అతిధులుగా విహెచ్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ,వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి గడ్డం కాశిం ఎం ఎస్ పి జాతీయ నాయకులు, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలో అందులకు వెలుగు నింపిన గొప్ప మహానుభావుడు లూయిబ్రెయిల్,ఆయన రచించిన విధానాన్ని అందులు ప్రపంచానికి చాటి చెప్పాలని, అదేవిధంగా అందులకు అక్షరాన్ని అందించి వికలాంగులకు గొప్ప దేవుడిగా ఉన్నాడని అందరూ లూయి బ్రెయిలీ ఆలోచన విధానాన్ని ఉనికిపుచ్చుకొని ప్రజా పోరాటం, హక్కుల కోసం పోరాడాలన్నారు,

ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలగోల వెంకన్న, మహిళా జిల్లా అధ్యక్షురాలు మంజుల, జిల్లా అధికార ప్రతినిధి భూక్యా వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షుడు జెరిపోతుల నారాయణ, జిల్లా కార్యదర్శి భైగల్ల సహదేవుడు, కోశాధికారి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి రుద్ర తిరుపతి,జిల్లా నాయకులు కొట్టెం వెంకటేశ్వర్లు,జిల్లా బుడిగ శ్రీరాములు,గుర్రం ప్రభాకర్,దొంతూవెంకన్న,శ్రావణ్,చెవులవెంకన్న,జలేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు,

# వామనావతారంలో దర్శనమిచ్చిన రామభద్రుడు

జనసముద్రం జనవరి 4 బ్యూరో చీఫ్
టెంపుల్ టౌన్ భద్రాచలం.

వైకుంఠ ఏకాదశి దశావతార ఉత్సవాలలో భాగంగా భద్రాచలం దివ్య క్షేత్రంలో 5 ఐదవ నాడు శనివారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు వామనావతారంలో దర్శనమిచ్చిభక్తులచేపూజలఠదుకున్నారు.

వటువురూపంలో దర్శనమిచ్చి మహా దానశీలి బలి చక్రవర్తికి మోక్షాన్ని ప్రసాదించారు.

వామనామతారంలో స్వామివారిని దర్శించిన భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కి జేజేలు పలుకుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందే విధంగా ఆశీర్వదించాలని భక్తులు వేడుకొన్నారు.



# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికీ శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 4

మహబూబబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మోడల్ హౌస్ పనులను శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఎంపిడిఓ క్రాంతి కుమారి,మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న,డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్,నారాయణ రెడ్డి, సిహెచ్ యాదగిరి, కాకి విజయ, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,నూకల వెంకటేశ్వర్లు,నరేటీకొమరయ్య,యాకూబ్,రాము,రమేష్, సాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ఆంజనేయ స్వామి దేవాలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు..

హుజురాబాద్/జనవరి 04
( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి):

హుజురాబాద్ ప్రాంతంలోని దేవాలయల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,ఆంజనేయ స్వామి తనకు ఎంతో ఇష్టమైన దైవమని,నూతన సంవత్సరంలో తొలి వేడుకగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాన్ని కలిగిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.

శనివారం పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ఆలయనూతనపాలకవర్గప్రమాణస్వీకారకార్యక్రమాని



కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.

ఈ సందర్భంగా ఆలయ అధికారులు,నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కమిటీ చేత ఆలయఈవో సుధాకర్ చైర్మన్ గా కొలిపాక శంకర్, కమిటీ డైరెక్టర్లగా పున్నం చందర్,ప్రతాప నాగరాజు, బుసారపు శంకర్,మాచర్ల నరేష్,ఎర్ర మధులత, గాలిబ్ రాజేందర్ చే ప్రమాణ స్వీకారం చేశారు.

అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ..

హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రధాన ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని,వేములవాడ ఆలయంలాగానే ఇల్లంతకుంట ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని త్వరలోనే వాటికి కూడా కమిటీ నియామకం జరుగుతుందని అన్నారు.

కొన్నేళ్లుగా పాలకవర్గం లేక ఇబ్బంది పడ్డ హనుమాన్దేవాలయపాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొలువుదీరిందని,ఈ దేవాలయానికి సంబంధించి కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారని వాటిని పరిష్కరించేందుకు నావంతుకృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాసిరెడ్డి మణికంఠ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి /
/జనవరి 4 హుజురాబాద్)

శనివారం రోజు ఏఐఎస్ఎఫ్ హుజురాబాద్ మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ

నిరంతరం విద్యార్థి సమస్యల పైన ఉద్యమించే ఉద్యమ నాయకులుగా తన కష్టమే ఫలితంగా కమ్యూనిజంనమ్ముకొనిఉత్తమలక్షణాన్నిపెంపొందించుకొని ఒక సామాన్య ఏఐఎస్ఎఫ్ కార్యకర్త నుండి



రాష్ట్ర అధ్యక్షులు స్థాయికి ఎదిగారని అందరితో సోదర భావంతో కలిసిమెలిసిపోతూ చిరునవ్వుతో పలకరిస్తూ ఎలాంటి కల్మషం లేకుండా తన జీవన ప్రయాణాన్ని కొనసాగిస్తూ తన వంతు సమాజంలో ప్రజలకు సేవ చేయాలనే దృఢమైన సంకల్పాన్ని నిర్ణయించుకున్నవ్యక్తి ఈ సమాజానికి అవసరమయ్యే యువశక్తి మా అభిమాన నాయకులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కసి రెడ్డి అయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని మీరు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆశిస్తూ కోరారు

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు దోమ్మాటి వేణుగోపాల్, మండల సహాయ కార్యదర్శి రాంపెల్లి రోహిత్, మండల నాయకులు వీరన్న, శ్రీకాంత్, అనుదీప్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం... 'లకావత్ వెంకటేశ్వర్లు'

**- సమాజ హితం, పర్యావరణం కోసం పాటుపడుతున్న వైనం**
**- రక్తదానం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న లకావత్**
**- సేవా కార్యక్రమాలతో పేదలకు చేరువైన వెంకటేశ్వర్లు**

**"తానొకటి తలిస్తే దైవమొకటి తలిచిన విధంగా మన జీవిత ప్రయాణం మన చేతిలో ఉండదు. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన యువకుడు చిన్న నాటి నుండి కష్టపడి విద్యనభ్యసించాడు. డిగ్రీ అనంతరం పిజి చదివి. తదుపరి బి.ఇడి సైతం పూర్తి చేసి పట్టా పొందాడు. ఎన్.సి.సి. క్యాండెడ్ కూడా కావడంతో క్రమశిక్షణ, సేవా భావం చిన్న నాటి నుండే అలవడ్డాయి. నాడు భీజం పడిన సేవాభావం తన వయస్సుతో పాటే పెరుగుతూ విస్తరించింది. విద్యార్థి దశ నుండే పాఠశాలలు, కళాశాలల్లో నెలకొన్న సమస్యపై పోరాటం చేస్తూనే చదువును కొనసాగించారు. నాడు విద్యార్థుల సమస్యల కోసం పోరాడితే నేడు ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పేద ప్రజల హృదయాలలో చిరస్థానం సంపాదించుకుంటున్న 'లకావత్ వెంకటేశ్వర్లు' గురించి ' జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం",**







జనసముద్రం న్యూస్, జనవరి 04 (భద్రాచలం) బూర్గంపహాడ్ మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన లకావత్ తార్య - సోన దంపతుల రెండవ సంతానమైన లకావత్ వెంకటేశ్వర్లు, డిగ్రీ అనంతరం పిజి పూర్తి చేసి టీచర్ కావాలనే కోరికతో యోగి వేమన యూనివర్సిటీ ద్వారా బి.ఇ.డి పట్టా పొందారు. విద్యార్థి దశ నుండే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేశారు. సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి పట్టుదలతో ఉన్నత చదువులు చదివిన లకావత్ వెంకటేశ్వర్లు పేద, మధ్య తరగతి ప్రజలకు పలు విధాలుగా సేవలందిస్తూ వారి మన్ననలు పొందుతున్నారు. విద్యార్థి దశలోనే ఎన్.సి.సి. క్యాడెట్ కావడంతో నాటి నుంచే క్రమశిక్షణ, సేవా భావం అలవడ్డాయి. నాటి నుంచే ప్రారంభమైన సేవాభావం అంచలంచెలుగా ఎదిగింది. మరోపక్క అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తున్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలలో పని చేశారు. గ్రీన్ భద్రాద్రి పిఆర్వోగా, కోశాధికారిగా రోటరీక్లబ్ సభ్యులుగా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. భద్రాచలం రెడ్ క్రాస్ సొసైటీలో లైఫ్ మెంబర్ కొనసాగుతున్నారు. నేటి వరకు 13సార్లు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రక్తదానంతో మరొకరి ప్రాణం నిలుస్తుందని నమ్మే లకావత్ రక్తదానంపై పలువురికి అవగాహన కల్పిస్తుంటారు. పేదలకు సహాయం చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం, కోవిడ్ సమయంలో ఎంతో మంది పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, కూరగాయలను అందజేసి వారికి అండగా నిలిచారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఈ ప్రాంతంలో తన వంతుగా కృషి చేసిన లకావత్ నిరంతరం తనలాంటి పేద, మధ్య తరగతి ప్రజలకు తనకు చేతనైన సహాయం చేయాలని తపన పడుతుంటారు. నేటి వరకు పలు విభాగాల ద్వారా సేవలందించిన లకావత్ మున్ముందు ప్రజాక్షేత్రంలోకి వచ్చి నేరుగా సేవలందించాలని బూర్గంపహాడ్, భద్రాచలం నియోజకవర్గాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

**లకావత్ అందించిన సేవలు:**

- 2000 సంఏఎ నుండి 2003 వరకు తెలంగాణ గిరిజన విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.
- 2003 నుండి 2005 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్.ఎస్.యూ.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగినారు.
- 2006 నుండి 2008 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేశారు.
- 2008 నుండి 2016 వరకు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణశాఖ సంస్థలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం చేశారు.
- 2010 నుండి 2013 వరకు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా పని చేశారు.
- 2010 నుండి 2013 వరకు గృహ నిర్మాణ శాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పని చేశారు.
- 2013 నుండి 2013 వరకు గృహ నిర్మాణశాఖ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు.
- 2020 నుండి 2023 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ మెంబెర్గా సేవలందంచారు.
- 2023 నుండి 2024 వరకు భద్రాచలం నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్గా కొనసాగారు.
- 2024 నుండి ప్రస్తుత జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ కొనసాగుతున్నారు..

# దొంతం బుచ్చమ్మ గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనవరి 4 జనసముద్రం న్యూస్ చింతపల్లి

చింతపల్లి మండల పరిధిలోని ఇంజామూరు గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి తల్లి బుచ్చమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు వారి స్వగృహంలోదొంతంబుచ్చమ్మచిత్రపటానికిపుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి ఎంపీపీలు భవాని పవన్ కుమార్,మాజీ ఎంపీపీ రవి నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి జడ్పీటీసీలు హరి నాయక్,మాస భాస్కర్,జంగేడి నర్సింహా యాదవ్,మాజి వైస్ ఎంపీపీ శత్రజ్ఞ రాజు,జిల్లా



ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, కోశాధికారి కొండల్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నార్సి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ దాసరి శ్రీనివాస్ యాదవ్,మాజి ఎంపీటీసీ వెంకట్ నర్సింహా రెడ్డి,కోఆప్షన్ సభ్యులు జహంగీర్,మాజి సర్పంచ్ అంగిరేకులగోవర్ధన్, జితేందర్ రెడ్డి,జంగయ్య,దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కలకు వింత వ్యాధి..భయాందోళనలో గ్రామస్తులు...

మెదక్ జిల్లా, ప్రతినిధి, జనవరి 04 (జన సముద్రం న్యూస్): కొల్చారం మండలం లో వివిధ గ్రామాలలో వీధి కుక్కలకు వింత వ్యాధి సోకడంతో ప్రజలు భయంతో వణికిపోతున్నా రు. పాఠశాల విద్యార్థులు బడి పాట పట్టాలంటే ఏ కుక్క కాటు వే స్థుందోనని విద్యార్థి,విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ప్రతి గ్రామాలలో చికెన్ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడే విదిల్చడంతో వాటిని తిం టున్న వీధి కుక్కలు ఎలర్జీతో బాధపడుతూ కొల్చారం మండలంలో చిన్న ఘనపూర్, రంగంపేట్, వివిధ గ్రామాలలో సంచరిస్తున్నాయి. వీటితో ఉండే పలు వీధి కుక్కలకు కూడా ఈ అంటు వ్యాధుల వ్యాపించి తీవ్రమైన ఎలర్జీ వ్యాధి బారిన పడుతున్నాయి. దీ నిపై గ్రామ పంచాయతీ అధికారులు కానీ పశు



వైద్యులు కానీ దృష్టి సారించకపోవడంతో స్థానికులు తీవ్ర భయందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలర్జీ వ్యాధి బారిన బడిన వీధి కుక్కలను గుర్తించి వాటికి సరైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు.



అలా కాకుండా వాటిని కట్టడి చేయాలని, ఈ ఎలర్జీ బారి పడిన కుక్కల నివారణ చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాలకు చెందిన గ్రామస్తులు, పలువురు వేడు కుంటున్నారు.

# కుర్మేడ్ గ్రామంలో విశ్వహిందూ పరిషత్ సమావేశం

జనవరి 4 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం విశ్వహిందూ పరిషత్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములు విశ్వహిందూ పరిషత్ చింతపల్లి మండలం ఇంచార్జ్ కోటగిరి సంతోష్ పాల్గొన్నారు .ఈ సందర్భంగాకోటగిరి సంతోష్ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ విధివిధానాల గురించి వివరించారు. అదేవిధంగా దేవాలయాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వారి చేత హనుమాన్ చాలీసా పటింపజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గౌని సత్తయ్య , వైస్ చైర్మన్ నాదిరి సత్యనారాయణ, మాజీ ఆలయ కమిటీ సభ్యులు శేఖర్, నరసింహ, లక్ష్మీపతి, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పొగాకు సోమప్ప, బిజెపి నాయకులు



గుర్రం వెంకటరమణ. నరోత్తం రెడ్డి, కర్నాటి నవ చందు, కానుగుల ఆనంద్, ఉప్పు కోటేష్, కానుగుల రామకృష్ణ, అరవింద్ , అనంతల శ్రీకాంత్, మహేష్ అనంతుల, దినేష్, నాగరాజు, శ్రీకాంత్, మల్లేష్, గుణగంటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.04)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్ప లోని కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి బాలగోని వెంకటేష్ గౌడ్ నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.మా కాలనీ కి బస్సు కావాలని అడగంగానే వెంటనే స్పందించి మాట ఇవ్వడం జరిగినది.మాట నిలబెట్టినందుకు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు బాలగోని వెంకటేష్ గౌడ్ కి కాలనీ ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము.ఎంతో కృషితో వారి ఆధ్వర్యంలో కాలనీ ప్రజల కష్టాలను చూసి ఎంతో ప్రేమ హృదయంతో రెగ్యులర్ గా ఉప్పల్ డిపో నుండి ఆదివారం రోజున 05.01.2025 ఉదయం 9 గంటలకు బస్సు ప్రారంభం కానున్నది కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళలు ఇతర కార్యకర్తలు అధిక సంఖ్యలో అందరూ గాంధీ బొమ్మ దగ్గరికి రావాలని పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో కౌన్సిలర్ కడుపొల్లా మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**- పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్,కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్**



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.04)జనసముద్రం న్యూస్


ఘట్కేసర్ మున్సిపాలిటీ యంనంపేట్ లోని శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కడుపొల్లా మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,కాంగ్రెస్ అద్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ యాదవ్.ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశామని, అన్నం' అంటే ఆహారం, 'దానం' అంటే ఇవ్వడం లేదా దానం చేయడం.అన్నదానాన్ని వివిధ రకాల దానంలో 'మహాదానం' అంటారు.ప్రతి జీవికి ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి కొన్ని ప్రాథమిక అంశాలు అవసరం.బట్టలు,ఆశ్రయం వంటి అంశాలు జీవన నాణ్యతను ప్రభావితం చేస్తున్నప్పటికీ, ఆహారం లేకపోతే జీవితమే లేదని అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు.అన్నం లేదా ఆహారం లేకపోతే ఏ ప్రాణి జీవించలేదు.ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదా మరొక ఆచారం లేదని భావిస్తారు.అన్నదానం అనేది మహాదానం.ఇది సనాతన ధర్మ సంప్రదాయంలో ముఖ్యమైన భాగం. అన్నదానం అనేది మానవునికి అన్నం పెట్టడానికే పరిమితం కాకుండా అన్ని జీవరాశులను ఆవరిస్తుంది.హిందూ గ్రంధాలలో అన్నదానం వైభవాన్ని చాటిచెప్పే అనేక కథలు ఉన్నాయి.వాటిలో పార్వతీ దేవి అన్నపూర్ణేశ్వరి దేవిగా కనిపించి శివునికి ఆహారం ఇవ్వడంలో ప్రముఖమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడుపొల్లా మల్లేష్ కుటుంబ సభ్యులు,పూజారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ మెగా కంపెనీలో చోరీ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):జనవరి 4

చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామ శివారులో గల మెగా ఇంజనీరింగ్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో రూ.21,54,000/- విలువగల సింగిల్ కోర్ రాగి వైర్లు మరియు రాగి బస్ బార్లు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగినది. ఇట్టి ఇషయంపై తేది:04.01.2025 రోజున ఎలక్ట్రో మెకానికల్ మేనేజర్ నేనావత్ గోపాల్ ఫిర్యాదు మేరకు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించినారు

# అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య



జనసముద్రం న్యూస్ లింగంపేట్ జనవరి 4

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల్ ఐలాపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన పొట్టివారి రామస్వామి (28) గత కొంత కాలంగా తీవ్రమైన నడుము నొప్పి తో బాధపడుతున్నాడు. అతని యొక్క ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవడంతో పెద్ద ఆసుపత్రిలో చూపెట్టుకోలేదు. శుక్రవారంనాడు ఉదయం వృత్తిని భార్య విజయ వ్యవసాయ కూలీ వెళ్లగా మృతుడు ఇంటి వద్దనే ఉన్నాడు . అదే రోజు సాయంత్రం మృతుడు తల్లి చూడగా రామస్వామి తన ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయినాడు. మృతుడు నడుము నొప్పి బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని చనిపోయాడు అని భార్య విజయ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని మృతునికి భార్య ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు లింగంపేట ఎస్సై సుధాకర్ తెలిపారు

# శబరిమల కు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



జనసముద్రం న్యూస్,జనవరి 4 దస్తురాబాద్ : మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప దీక్షపరులకు తంత్రీ సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా...

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అయ్యప్ప స్వామి సంకీర్తనల నడుమ 41 రోజుల పూర్తి చేసుకున్న కన్నె, గంట,గదా,గురుస్వాములకుఇరుముడికట్టారు.అనంతరం వారుప్రత్యేకబస్సులోశబరిమలకుబయలుదేరారు.

# సిఎం కప్ బాక్సింగ్ పోటీలలో కాంస్య పతకం సాధించిన సైనిక్ స్కూల్ విద్యార్థి



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

తేది:04.01.2025 లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాద్ యందు జరుగుతున్న సిఎం కప్ బాక్సింగ్ పోటీలలో 46 - 48 కిలోగ్రామ్స్ విభాగంలో చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన విద్యార్థి మాస్టర్ కే.నరేష్ కాంశ్య పతకంను గెలుచుకున్నాడు. ఈ విద్యార్థినిని, బాక్సింగ్ కోచ్ శ్రీకాంత్ ను పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి.రావు, ప్రిన్సిపల్ జి.కాళహస్తి, ఎస్విపి శ్రీనివాస్, ప్రమోద్ రాజు కేవీపీ, మరియు సిబ్బంది అభినందించారు.

# చింతపల్లి సాయి సన్నిధిలో శక్తి శూలం ప్రతిష్టాపన.



జనవరి 4 (జనసముద్రంన్యూస్ చింతపల్లి):

చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధిలో శనివారం శక్తి శూలం ప్రతిష్టించారు. ముక్కామల క్షేత్రాధిపతి శ్రీధర్ స్వామి మరియు శివ కిరణ్ శర్మ అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో చైర్మన్ మంచికంటి ధనుంజయ పావని దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు, భక్తులు, వేద బ్రాహ్మణులు, తదితరులు ఉన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు

# వ్యవసాయ అధికారుల విస్తృత తనిఖీలు

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 4

మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల కురవి మండలంలోని వివిధ గ్రామాలలో గల ఎరువుల, పురుగు మందుల దుకాణములలో విస్తృత తనిఖీ లునిర్వహించారు. కొరివి మండల కేంద్రంలో గల వివిధ పురుగుమందుల దుకాణములతో పాటు మోదుగులగూడెం,రాజోలుగ్రామాలలోగలపురుగుమందుల దుకాణములను తనిఖీ చేశారు.

ఏ ట్రేడర్స్ అయినా యూరియా గానీ ఇతరత్రా కాంప్లెక్స్ ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చట్టరీత్యా కఠిన శిక్షలు ఉంటాయని వారు పేర్కొన్నారు. అదేవిధంగా లైసెన్స్‌లేకుండా ఎవరైనా మందులు విక్రయించినట్లయితే



వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలియజేశారు. ఆయా తనిఖీలలో కురవి మండల వ్యవసాయ అధికారి జి నరసింహారావు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram